ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. HVJ 37

★★★★ Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి పాఠకులకు
నూతన సంవత్సర ఉచిత కానుక !!!
మీ చిరునామా మాకు తెలిపితే, అందమైన "జీవ మార్గము" అనే పుస్తకాన్ని మీకు కానుకగా (మీకు పోస్టు ఖర్చులు కూడా లేకుండా) మేము ఉచితంగా పంపుతాము. ఈ రోజే మీ చిరునామా మాకు తెలుపండి.
ఫార్ కార్నర్స్, పోస్టు బాక్స్ 315, విజయవాడ-2.
FAR CORNERS

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122496

సంపుటి 16
సంచిక 172

విజయవాడ, డిసెంబరు 24, 1975 బుధవారం

6 పేజీలు
25 పైసలు

PHILIPS ఫిలిప్స్ బల్బులు
సాదా బల్బులు, అర్జెంటా బల్బులు, సాదా ట్యూబులైట్లు, రిఫ్లెక్టా ట్యూబులు, డెకరేషన్ బల్బులు, రిఫ్లెక్టా బల్బులు, మెర్క్యురీ బల్బులు, బ్లిండెడ్ బల్బులు (చోక్ లేకుండా వెలిగేవి) హాలోజెన్ లాంపులు ఇంకా ఎన్నో రకాల బల్బులు.
డిస్ట్రిబ్యూటర్లు :-
సోనోవిజన్, ఏలూరురోడ్, విజయవాడ-2.

మధ్యప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీనాయకుడుగా శ్రీ ఎస్.సి. శుక్లా ఎన్నిక

నాలుగేళ్ళ తర్వాత తిరిగి ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం



శ్రీ ఎస్. సి. శుక్లా

భోపాల్, డిసెంబరు 23— దాదాపు నాలుగు సంవత్సరాలపాటు రాజకీయంగా అజ్ఞాతంగా వున్న తర్వాత శ్రీ శ్యామ్ చరణ్ శుక్లా నేడు తిరిగి మధ్యప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచరుపార్టీ నాయకునిగా ఎన్నికైనారు.

శ్రీ శ్యామచరణ్ శుక్లా నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ శ్రీ సత్యనారాయణసిన్హా ప్రమాణ స్వీకారం చేయించారు.

నేటి ఉదయం శ్రీ శుక్లా స్వగృహంలో జరిగిన పార్టీ సమావేశంలో పార్టీ నాయకత్వానికి శ్రీ శుక్లా పేరు ముఖ్యమంత్రి పదవినుంచి విరమిస్తున్న శ్రీ ఎస్. సి. సేథీ ప్రతిపాదించగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనారు. 1972 జనవరి 29వ తేదీన మధ్యప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ సమావేశం ఢిల్లీలో ప్రధాని ఇంటివద్ద జరిగింది.

శ్రీ వి. సి. సేథీ ప్రతిపాదనను వి. వి. సి. అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. శర్మ, శ్రీ గౌతమశర్మ, చీఫ్‌విప్ శ్రీ కృష్ణపాల్ బలపరిచారు.

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి అజీజ్ ఇమామ్ సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది.

కొత్త నాయకునిగా శ్రీ శుక్లా ఎన్నికైనట్లు శ్రీఇమామ్ ప్రకటించగానే పత్రికా హర్షధ్వానాలు చేశారు. ఈ సమావేశానికి శ్రీ ఎస్. వి. శుక్లా తమ్ముడు, కేంద్ర రేడియో, సమాచారశాఖ మంత్రి శ్రీవిద్యా చరణ్ శుక్లా కూడా హాజరైనారు.

ప్రధాని ఇందిరాగాంధీ అభిప్రాయాలతో అనుగుణంగా మధ్యప్రదేశ్‌లో నాయకత్వం మార్పు సుహృద్భావ వాతావరణంలో జరిగిందని. శ్రీ వి. సి సేథీ అన్నారు. ఇది మొత్తం చేశానికి ఆదర్శప్రాయం కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

జీవిత విశేషాలు

మధ్యప్రదేశ్ లెజిస్లేచరు పార్టీ నాయకుడుగా తిరిగి ఎన్నికయిన శ్రీ ఎస్. వి. శుక్లాకు చిన్నతనం నుంచి రాజకీయాలతో సంబంధం వుంది. ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు, ముఖ్యమంత్రిగా బాల కాలం పనిచేసిన స్వర్గీయ పండిత్ రవిశంకర్ శుక్లాకు శ్రీ ఎస్. వి. శుక్లా అయిదవ కుమారుడు. శ్రీ శుక్లా 1929వ సంవత్సరం డిసెంబరు 27వ తేదీన రాయపూర్‌లో జన్మించారు.

శ్రీ శుక్లాతో రాయపూర్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. ఆ తర్వాత బెనారస్ హిందూ యూనివర్సిటీలో చేరి బి. ఎస్. సి. (టెక్నికల్) డిగ్రీ తీసుకున్నారు. విద్యార్థిగా ఆయన విద్యార్థి కాంగ్రెసులో చాలా సంవత్సరాలు పనిచేశారు.

1942 క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా శ్రీ శుక్లా స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొని, అజ్ఞాతవాసానికి వెళ్లారు. ఆతరువాత ఆయన నాగపూర్ యూనివర్సిటీలో లా డిగ్రీ తీసుకున్నారు.

శ్రీ శుక్లా జర్నలిస్టు కూడా. ఆయన రాయపూర్‌లోని ప్రముఖ హిందీ దినపత్రిక "మహాకోశల్" వ్యవస్థాపక సంపాదకుడు. ఆలిండియా వార్తా పత్రికల సంపాదకుల మహాసభలో శ్రీ శుక్లా ప్రముఖ సభ్యుడు.

1942 లో శ్రీ శుక్లా రాయపూరు జిల్లా కాంగ్రెసు కమిటీ సహాయ కార్యదర్శిగా పని చేశారు. 1954 లో మధ్యప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యే వరకు ఆయన అదే పదవిలో వున్నారు.

1957 లో మొట్టమొదటిసారిగా మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికైనారు. అప్పటి నుంచి ఆయన శాసనసభ సభ్యుడు. 1957 నుంచి కొద్దికాలం మినహా ఆయన ఎ. ఐ. సి. సి. సభ్యుడుగా వున్నారు.

1963లో మధ్యప్రదేశ్ అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ చీఫ్‌విప్‌గా శుక్లా ఎన్నికైనారు. 1967లో మధ్యప్రదేశ్ ఇరిగేషన్ మంత్రిగా వున్నారు. 1969లో ముఖ్యమంత్రిగా ఎన్నికై 1972 జనవరి 29 వరకు ఆ పదవిలో వున్నారు.

ఈ మధ్యకాలంలో ఆయన కాంగ్రెసు పార్టీ వ్యవహారాలను నిర్వహించారు, విదేశాలలో కూడా పర్యటించారు.

శ్రీ శుక్లా రాయపూరు ఫైయింగ్ క్లబ్ స్థాపించారు. ఆయనకు ప్రయివేట్ పైలట్ లైసెన్సు కూడా వుంది.

విజయవాడలో జరిగిన తృతీయ ఆంధ్రప్రదేశ్ మాస్టర్ ప్రింటర్స్ మహాసభలో ప్రసంగిస్తున్న విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు

గెరిల్లాల నిర్బంధం నుంచి ఒపెక్ మంత్రుల పిడుదల

వియన్నా, డిసెంబరు 23— వియన్నాలోని ఒపెక్ కార్యాలయంపై దాడి జరిపి పెట్రోలియం ఎగుమతి దేశాల మంత్రులను, ఒపెక్ అధికారులను నిర్బంధించిన అల్జీరియా ప్రభుత్వం సమకూర్చిన విమానంలో బయలుదేరిన గెరిల్లాలు నిర్బంధితులందరినీ అల్జీర్స్‌లో విడుదల చేశారని అల్జీరియా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

గెరిల్లాలు తమ ఆయుధాలను అప్పగించి లొంగిపోయారని. ప్రస్తుతం అల్జీర్స్ సమావేశాలలోని ప్రత్యేక గదిలో వారిని వుంచారని అ ప్రకటన పేర్కొంటున్నది.

అయిదుగురు గెరిల్లాలు ఆదివారం వియన్నాలోని ఒపెక్ కార్యాలయంపై దాడి జరిపి పెట్రోలియం ఎగుమతి దేశాల మంత్రులను, ఒపెక్ అధికారులను నిర్బంధించారు.

నిర్బంధితులతో సహా విమానాశ్రయానికి బయలుదేరడానికి ముందే వారిలో కొందరిని గెరిలాలు విడుదల చేశారు.

నిర్బంధితులైన మంత్రులను వారివారి దేశాల రాజధానులకు వెళ్ళి విడుదలచేయాలని తొలుత సంకల్పించిన గెరిల్లాలు, తదుపరి అల్జీర్సు చేరిన తర్వాత తమ నిర్ణయం మార్చుకొన్నట్టు కనిపిస్తున్నది.

పాలస్తీనా ప్రజల హక్కులను తిరిగి సాధించడానికి అయిల్‌ను అయుధంగా ఉపయోగించడంలో పెట్రోలియం ఎగుమతి దేశాల వైఫల్యం కారణంగా తామీ తర్జ జరిపినట్టు గెరిల్లాలు ప్రకటించారు.

సీనాయ్ విషయంలో ఇజ్రాయిల్‌తో ఒప్పందం తుదుదుకొన్నందుకై ఈజిప్టు ప్రకటించింది.

లెబనాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధం జియోనిస్టుల లక్ష్యం సాధనకు ఉద్దేశించిన హత్యాకాండగా ఈ ప్రకటన పేర్కొన్నది.

ఈ దాడి జరిపిన అదుగురిలో నలుగురు పాలస్తీనా జాతీయులు, ఒక మహిళ, ఒక జర్మన్ జాతీయుడు ఉన్నారు. "కార్లోస్" అనే గుప్తనామం కల వ్యక్తి వారికి నాయకత్వం వహిస్తున్నాడు. అతను ఏ జాతీయుడో తెలియడం లేదు. వారిలో జర్మన్ టెర్రరిస్టు హేత్రి గాయపడ్డాడు. అతడిని అల్జీరియాలో ఆసుపత్రిలో చేర్చారు.

ఈ జిప్సీ ఖండన

ఈ దర్శ "దాడ్యతారహిత మైనది. అరబ్ ప్రయోజనాలకు హానికరమైనది" అని ఈజిప్టు ప్రభుత్వం ఖండించింది.

సమితి సమావేశానికి వెనిజులా, కొలంబియా విజ్ఞప్తి

కొరకాస్: "నానాటికి పెరిగిపోతున్న భద్రతారాహిత్యాన్ని" దర్శించడానికి, "టెర్రరిస్టు తర్జలను నిరోధించడానికి కఠిన తర్జలు గైకొనడానికై "ఒప్పందాన్ని అమోదించే విధి లేదు ఐక్యరాజ్య సమితి ప్రత్యేక సమావేశానికై ప్రతిపాదించాలని వెనిజులా, కొలంబియా అంగీకరించాయి.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి వాల్డెమ్ కూడా ఈ టెర్రరిస్టు తర్జను ఖండించారు.

"పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో షరతుల తొలగింపు

రాష్ట్ర విద్యుత్‌బోర్డుకు ముఖ్యమంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

భద్రాచలం, డిసెంబరు 23 — ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఖమ్మం జిల్లాలో మూడవరోజు పర్యటన సందర్భంగా అశ్వారావుపేటలో 70 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన విద్యుత్ సబ్-స్టేషన్‌కు నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఇది 33 కిలోవాట్ (కె.డబ్ల్యు.) సబ్-స్టేషన్. అశ్వారావుపేట ప్రాంతంలోని. గిరిజన బ్లాక్‌లలో సుమారు 54 గ్రామాలకు ఈ సబ్-స్టేషన్ విద్యుత్శక్తి సరఫరా చేస్తుంది.

కేంద్ర ప్రభుత్వం సంకల్పించిన గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమం ప్రకారం ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. ఈ ప్రాంతంలో పుష్కలంగా వుంటుందని అంటున్న భూగర్భజలాన్ని ఉపయోగంలోకి తీసుకురావడం ద్వారా ఆహార ధాన్యాలు ఇతోధికంగా పండించే కృషిలో కర్షకులకు విద్యుత్శక్తి సహాయపడుతుందని ఆ సందర్భంగా ప్రసంగిస్తూ, ముఖ్యమంత్రి అన్నారు. భూగర్భజలాన్ని ఉపయోగించు కొనవలసిందిగా ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ, విద్యుత్శక్తిని ఉపయోగించుకోవాలని అభిలషించే కర్షకులు, పంపుసెట్లకు విద్యుత్శక్తి సరఫరా చేయడానికి అయ్యే ఖర్చులో 20 శాతం చెల్లించాలనే షరతును తొలగించే సంగతిని విద్యుత్ మండలి పరిశీలించాలని సూచించాడు.

విద్యుత్ మండలికి ఈ డబ్బు చెల్లించలేకపోయిన కారణాన, పంపుసెట్లకి భూమి తనఖా బ్యాంకుల వద్ద అప్పులు తీసుకొన్న పెక్కుమంది కర్షకులు పంపు పెట్లను అమర్చుకొనజాలక పోతున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అనకాపాలెం సబ్‌స్టేషన్ త్వరలో ఏర్పాటవుతుందని ఆయన చెప్పారు. విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు సభకు అధ్యక్షత వహించారు. రాష్ట్ర విద్యుత్ మండలి చైర్మన్ శ్రీ నార్ల కాశారావు స్వాగతం చెప్పారు.

ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధికి మూడు లక్షల రూపాయలకు చెక్కును విద్యుత్ మండలి ఉద్యోగులు ముఖ్యమంత్రికి ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, శ్రీ అనం వెంకటరెడ్డి, శ్రీ పాగి సూర్యనారాయణ రాజు కూడా సభకు హాజరయ్యారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఏజెన్సీ ప్రాంతంలో దర్శనమయిన అడవులలో ఎనిమిది కిలోమీటర్లు ప్రయాణంచేసి, చోడవరం గ్రామం వెళ్ళి అక్కడ అరులక్షల రూపాయల ఖర్చుతో నిర్మించనున్న ఇరిగేషన్ చెరువుకు శంకుస్థాపన చేశారు.

మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ అనం వెంకటరెడ్డి సభకు అధ్యక్షతవహించారు. నిర్మాణం పూర్తి అయితే ఈ చెరువు సుమారు 250 ఎకరాలకు నీరు సరఫరా చేస్తుంది.

గిరిజన ప్రాంతంలోని సుమారు 103 గ్రామాలకు (కనవలం, వర రామచంద్రపురం ప్రాంతాలలో) విద్యుత్‌సప్లయి చేసే "క్లస్టరు ఎలక్ట్రిఫికేషన్" పథకానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ పథకానికి ఇరవై లక్షల రూపాయలు ఖర్చయింది. ఆ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, ఈ సంవత్సరం అడవంగా 250 గ్రామాల విద్యుదీకరణ జరిగిందని అన్నారు.

రాష్ట్ర విద్యుత్ మండలి చైర్మన్ శ్రీ నార్ల కాశారావు స్వాగతం చెప్పారు. గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి సభకు అధ్యక్షతవహించారు.

"మరీ చలిగా వుంటోంది. తమ పాత స్వెట్టర్ ఒకటి దయచేయించండి బాబూ !"

ఈ ఏడాది విద్యుదుత్పాదన 2వేల మెగావాట్లు హెచ్చింపు

మద్రాసు, డిసెంబరు 23 — దేశంలో విద్యుత్శక్తి ఉత్పాదన ఈ సంవత్సరం 2000 నుంచి 2800 మెగావాట్ల మేరకు పెరుగుతుంది.

కేంద్ర ప్రభుత్వ విద్యుత్శక్తి శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. వి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రసంగిస్తూ గత సంవత్సరం ఈ పెరుగుదల 1700 మెగావాట్లని వివరించారు.

ప్రాదాన్యతల వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు విద్యుత్శక్తి లోటు వుండనవసరం లేదని, ఈ విషయంలో పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని అయిన అన్నారు.

ఇం విద్యుత్శక్తిని గరిష్ఠ పరిమితి మేరకు అవసరమైనంతగా ఉపయోగించడం, థర్మల్ కేంద్రాలను పూర్తి పరిమితి మేరకు పెంపొందించడం, కొరత ఏర్పడిన ప్రాంతాలకు విద్యుత్శక్తి అందేలా చేయడానికి ప్రతి ప్రయత్నం తలపెట్టనున్నారు.

కొన్ని ప్రాంతాలలో కొరత నెదుర్కొనడానికి కొన్ని సమయాలలో లేదా లింగ్ ప్రవేశపెట్టడం అవసరం కావచ్చునని అయిన అన్నారు.

ఉయ్యూరు శాసనసభ్యుడు డాక్టర్ కె. రంగారావు మృతి

ఉయ్యూరు, డిసెంబరు 23— కృష్ణా జిల్లా ఉయ్యూరు నియోజకవర్గానికి చెందిన ఇండిపెండెంటు శాసనసభ్యులు డాక్టరు రంగారావు నేటి తెల్లవారుఝామున హఠాత్తుగా మృతిచెందారు.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు, స్వర్గీయ ఎ. సి. సుబ్బారెడ్డితో సన్నిహిత సంబంధాలు వుండేవి.

ఆయనకు సుమారు 65 సంవత్సరాలు. భార్య, కుమారుడు, ఇరువురు కుమార్తెలు వున్నారు.

ఉయ్యూరు పంచాయతీ సర్పంచ్‌గా శ్రీ రంగారావు రెండుసార్లు వ్యవహరించి, పట్టణం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

ఈ ప్రాంతంలో సుప్రసిద్ధ వైద్యులుగా శ్రీ రంగారావు గణుతి కెక్కారు. వెక్కువమంది పేదలకు ఉచితంగా వైద్యం చేసేవారు.

కె. వి. పి. సంస్థ వైద్యులుగా ఆయన దాదాపు కాలం పని చేశారు.

సహృదయులుగా, పరోపకారిగా కీర్తి గడించిన డాక్టరు రంగారావుకు ఈ ప్రాంతంలోని పెక్కు సాంఘిక, సాంస్కృతిక, ప్రజాహిత సంస్థలతో సంబంధం వున్నది.

ఆయన చాల కాలంగా ఉబ్బసం, 'బ్రాంకైటిస్' వ్యాధులతో బాధపడుతున్నారని, స్వల్ప అస్వస్థతకు లోనై మృతి చెందారని తెలుస్తున్నది.

డాక్టరు రంగారావు ఉయ్యూరు పరిసర గ్రామాల ప్రజలకు కడదాకా మూడు దశాబ్దాలుగా సేవ చేస్తున్నారు. తద్వారా ఆయన ప్రజల అదరాభిమానాలను పూరగొన్న వ్యక్తి.

1974 మే నెలలో ఉయ్యూరు అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికలో డాక్టరు రావు బోటీపేసి విజయం సాధించారు.

శ్రీ జలగం వెంగళరావు రాష్ట్ర ముఖ్యమంత్రి పదవీబాధ్యతలను స్వీకరించిన తరువాత రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఉపఎన్నికలలో ఉయ్యూరు నియోజకవర్గంలో మాత్రమే కాంగ్రెసేతర అభ్యర్థి పరాజయులయ్యారు. మిగిలిన అసెంబ్లీ ఉపఎన్నికలలో కాంగ్రెసు విజయాన్ని సాధించింది.

ప్రముఖ కాంగ్రెసు నాయకుడు, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం మృతితరువాత ఉయ్యూరు నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైనదని అనిపించింది. ఈ ఉప ఎన్నికలో డాక్టరు రంగారావు శ్రీ కాకాని వెంకటరత్నం కుమారుడు శ్రీ కె. వి. అప్పారావుకు టికెట్టు ఇచ్చినట్లు తెలిసింది.

యునైటెడ్ ఆంధ్ర ఎమిరేట్స్ పెట్రోలు బంకు.

బొంబాయిలో ఆదాయం పన్ను అధికారుల దాడులు

50 లక్షల రూపాయల పట్రాల స్వాధీనం

బొంబాయి, డిసెంబరు 23— నగరంలోని ప్రముఖ వజ్రాల వర్తకుల నివాస గృహాలు, దుకాణాలపై ఆదాయం పన్ను అధికారులు నిన్న జరిపిన దాడిలో 50 లక్షల విలువచేసే వజ్రాలను స్వాధీనం చేసుకొన్నారు.

అధికారులు మొత్తం 17 మంది నివాస గృహాలు, దుకాణాలపై దాడులు జరిపారు.

వజ్రాలతో బాటు నగదు, చెండి పాత్రలు మొత్తం అయిదు లక్షల విలువ మేరకు స్వాధీనం చేసుకొన్నారు. అందులో 50 వేల రూపాయల క్యాష్ సర్టిఫికెట్స్ స్వాధీనం చేసుకొన్నారు.

"ఆరబ్ ఎమిరేట్స్ నుంచి మరిన్ని పెట్రోల్ దిగుమతి

1976లో కూడా కొనసాగింపుకు నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 23— యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి 1976లో కూడా మరిన్ని పెట్రోల్ దిగుమతి చేసుకోవాలని ఇండియా కోరుతున్నది.

1975లో ఇండియాకు పది లక్షల టన్నుల మేరకు పెట్రోల్ దిగుమతి చేసుకోవడానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తన సంసిద్ధతను తెలియచేసింది.

యునైటెడ్ ఆరబ్ ఎమిరేట్స్ పెట్రోలియం శాఖ మంత్రి మేజర్ జనరల్ హమద్ ఆలీ మటార్ ఇటీవలి ఢిల్లీ పర్యటనలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఇండియా ఇప్పటికే ఆరబ్ ఎమిరేట్స్ నుంచి పెట్రోలియం దిగుమతి చేసుకొంటోంది.

ఆరబ్ ఎమిరేట్స్ నుంచి 1976లో కూడా పెట్రోలు దిగుమతి చేసుకోవడానికి ఇండియా కోరుతున్నది.

1975లో ఇండియా ఆరు లక్షల టన్నుల మేరకు పెట్రోల్ దిగుమతి చేసుకోవడానికి ఆరబ్ ఎమిరేట్స్ తన సంసిద్ధతను తెలియచేసింది.

యునైటెడ్ ఆరబ్ ఎమిరేట్స్ పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ, నేటి నాయిత్రం అబూదాబి వెళుతున్నారు.

విజయవాడలో సిటీబస్ ఢీకొని వృద్ధుని మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 23 — నేటి మధ్యాహ్నం సుమారు 12-40 గంటల ప్రాంతంలో ఇక్కడి లబ్బీపేటలోని ప్రభుత్వ పశువుల ఆసుపత్రి సమీపంలో జరిగిన సిటీబస్ ప్రమాదంలో ఒక వృద్ధుడు మరణించాడు.

మృతుని వయసు సుమారు 80 ఎళ్ళు వుంటుంది సిటీబస్ ప్రయాణికులను పోలీసులు కస్టడీలోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు

(మిగతా 8 వ కాలంలో)

శ్రీరామచంద్రునికి పడ్డి కానులవాని నోటీసు

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

భద్రాచలం, డిసెంబరు 23— దక్షిణాదిలో అత్యంత సంపన్నుడైన తిరుపతిలో వెలసిన వెంకటేశ్వరస్వామి, తన కంటె పేరి సంపదలలో తక్కువవాడైన భద్రాచల దేవుడు శ్రీ రామచంద్రమూర్తికి లాయర్ నోటీసు పంపాడు.

దేవునికి కూడా తన అరాధనలకు చెల్లు రావాలి కదా! కనుక ఈ నోటీసు పంపుతున్నట్టు ఎరవడానికి అయినను భాగ్యవంతుడిగా చేయడానికి. అదున నిత్యనైవేద్యాలకు దక్షిణలు కానుకలు ఇస్తూ వుంటారు.

భద్రాచల దేవస్థానం రెండు సంవత్సరాల క్రితం అరు లక్షల రూపాయలు ఋణం చేసింది ఇప్పటికి వడ్డీతో సహా ఎనిమిది లక్షలైంది. ఋణం ఇంతవరకు తీరలేదు.

బాకీ వసూలుకు తిరుపతి తిరుపతి దేవస్థానం లీగల్ నోటీసు పంపింది.

రాష్ట్రపతి ప్రసంగం: కేంద్ర మంత్రివర్గంచే ఖరారు

న్యూఢిల్లీ, డిసెంబరు 23 — మారు గంటల నేపథ్యం పన్ను జరిగిన సమావేశంలో పర్యవసానాలు అయినవి లేదిన పార్టు సెంటు ఉపయోగ నిధిలో పంచుకు సమావేశంలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ చేసే ప్రసంగాన్ని కేంద్ర మంత్రి వర్గం పన్ను ఖరారు చేసింది.

సౌరశక్తి వినియోగంపై ప్రయోగాల పునరుదరణ ఆవశ్యకత: శాస్త్రవేత్తలకు ప్రధాని సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 23—సౌరశక్తిని దైనందిన జీవనావసరాలకు వినియోగించేందుకై ప్రయోగాలను తిరిగి ప్రారంభించవలసిందిగా శాస్త్రవేత్తలకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు సూచించారు

నేషనల్ ఫిజికల్ లేబొరేటరీ రజతోత్సవాలను ప్రారంభిస్తూ, ఆయన దేశానికి అపారంగావున్న వనరులలో సౌరశక్తి వ్యూహాత్మకమైనదని, ప్రస్తుతపు ఇంధన సంక్షోభం దృష్ట్యా ఈ ప్రయోగం అవశ్యకత ఇమడుకుందని ప్రధాని అన్నారు.

సౌరశక్తి ఉపయోగాలపై కొన్ని సంవత్సరాల క్రితం పరిశోధనలు చేపట్టి నప్పుడు తానుపంపోషించానని. అప్పట్లో బహుశా సమయం సరిగా పరీక్షించకుండానే పరిశోధనా ఫలితాలను ప్రకటించడం, తీవ్ర విమర్శనలను గురికావడం అంతటితో ఆ పరిశోధనలను స్వస్తి చెప్పడం జరిగి వుంటుందని ప్రధాని అన్నారు

ఓటమిని అంగీకరించడం తలపెట్టిన వ్యయాన్ని విడిచిపెట్టడం, శాస్త్రీయదృక్పథానికి విరుద్ధమని, జాతి ప్రయోజనానికి ఆ ప్రయోగాలను తిరిగి ప్రారంభించడం అవశ్యకమని ప్రధాని అన్నారు

ఇరవైరెండు తెలియని కొత్త విషయాలను కనుగొనే క్రమంలో శాస్త్రవేత్తలనిమగ్నులు కావాలని అంని ఉత్సాహపడుతూ ఆ దేశానికి సైతం ఇతరులకు బాటలు, జాతి సమస్యలను పరిష్కరించడానికి దిశానిర్దేశం ఎలా మితమైన పనులలో ఎలిశాలను సాధించే కొత్త పద్ధతులను చూపడానికి శాస్త్ర విజ్ఞాన రంగంలో నాయకత్వం వహించవలసిందిగా దేశానికి అవసరమని ప్రధాని అన్నారు

దేశంలో విద్య, శాస్త్ర విజ్ఞాన సంస్థలను "సమస్త దేశాలలో ప్రస్తుతం ఉన్న సంస్థలకు అనుకరణగా" తయారుచేయకూడదు. ప్రపంచంలో ఇప్పటికే కొన్ని పద్ధతులు ఏకారం రూపొందించడం జరుగుతున్నవని. ఎక్కడుపుడు పదేశాలలో అన్నది గ్రహించినవనే అభిప్రాయం అనవసరమని ప్రధాని అన్నారు.

ఒకేరకం పద్ధతులను, పదేశాలనుపలస పోవడంవల్ల మేలు కొనసాగుతున్నదని అనిపించదు అన్నారు.

"శాస్త్ర విజ్ఞానం అంతర్జాతీయమైనదే అయినా, కొందరు శాస్త్రవేత్తలైనా జాతీయంగా ఉండడం అవసరం. మన కేవిధమైన దురభిమానం అవసరం లేదు "తత్ఫలితం, ఒప్పుకోవాలి దేశం" అనే భావనను మనం ప్రోత్సహించాలి. దారిద్ర్యాన్ని గురించి మన ప్రజలు సిగ్గుపడరాదని, అది మన స్వకీయతలను ఒక సమస్యగా ఎరిగి దారిని ప్రధాని ఎత్తిచూపారు

ప్రధాని కృత్రిమ పట్రాల బయోలాంచరు

నేషనల్ ఫిజికల్ లేబొరేటరీలో ఉయ్యాలలో కృత్రిమ పట్రాల నెట్టను తమ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎ. ఆర్. వర్మ ప్రధానికి బహూకరించారు.

అంగోలాకు క్యూబా సైనిక సహాయం కొనసాగింపు

ప్రధాని కాస్ట్రో ప్రకటన

మియామి, డిసెంబరు 23— అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ పదవిలోనున్నప్పటికి కూడా అంగోలా పట్ల అమెరికా తమ సైనిక సహాయం కొనసాగించడమని క్యూబా ప్రధాని ఫిడెల్ కాస్ట్రో నిన్న ఇక్కడి ప్రకటించారు

15 సంవత్సరాలుగా సాగుతూ వచ్చిన పోరాటాన్ని పరిష్కారం చేసుకోవాలంటే అంగోలాకు సైనిక సహాయం మానుకోవాలని అమెరికా కోరుతున్నదని. అలా అయిన పక్షంలో అమెరికాతో ఏ విధమైన సంబంధాలు ఎన్నటికి అవసరం లేదని క్యూబా కమ్యూనిస్టువర్గ మహాసభలో అయిన స్పష్టంచేశారు

ఈ సదాశాస్త్ర ఇన్టర్నేషనల్ మహాసభలో తీర్మానాన్ని అమోదించింది.

మంగళగిరిలో హత్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, డిసెంబరు 23—గుంటూరు జిల్లా మంగళగిరి బస్సు స్టాండులో నిన్న ఉదయం నాగేశ్వరరావు అనే వ్యక్తి షేక్ సాధాన్ అనే వ్యక్తి మెడను మంగలి కత్తితో కోయగా, కొనఊపిరితో అతనిని గుంటూరులోని ప్రభుత్వం ఆస్పత్రిలో చేర్చిన సమయ నేటి ఉదయం మరణించాడు.

నాగేశ్వరరావు స్థానికంగా ఒక హోటల్‌లో పనిచేస్తాడు. హత్యానంతరం అతను పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళిలొంగిపోయాడు.

షేక్ సాధాన్ బస్సుస్టాండులో వేరు శనగపప్పు అమ్ముకుని జీవించే వ్యక్తి. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

(2వ కాలం తరువాయి)

శాసనసభా కార్యకలాపాలలో, అనేక సందర్భాలలో పూరిగా సహకరిస్తూ ప్రజల యెడల అపారమైన ప్రేమ చూపించే శ్రీ కనకమేడల రంగారావు ఆకస్మిక మరణ వార్త ఎంతో విచారం కలిగించిందని శాసనసభ్యులు ప్రతిపక్ష నాయకుడు శ్రీ వేమురపల్లి శ్రీకృష్ణ నేడు ఒక సంతాప ప్రకటన చేశారు.

శాసనసభ్యుడు శ్రీ కె. రంగారావు ఆకస్మిక మరణం తమను దిగ్భ్రాంతులను చేసిందని. డాక్టరుగా, ప్రజానాయకుడుగా అయిన పేదలను ప్రస్తుతిస్తూ సర్వశ్రీ కలపాల సూర్యనారాయణ, ఆక్కినేని కాన్కారావు (శాసనసభ్యులు), పాలకుగు వెంకట్రావు (ఎం. ఎల్. సి) కాకాని నరసింహారావు (ఎం. ఎల్. ఎ) ఉయ్యూరు నమితి అధ్యక్షుడు శ్రీ కాకాని రామ మోహనరావు సంయుక్తంగా ఒక సంతాప ప్రకటన చేశారు.

1975 డిసెంబరు 24 బుధవారం	1975 డిసెంబరు 25 గురువారం
శ్రీ రాక్షస నామ సంవత్సర మార్గశిర బహుళ పంచమి: ఉ॥ 11-25 తర్వాత: రా॥ 10-18 వ: ఉ॥ 8-11 నుంచి 8-42 వరకు మరల తె॥ 5-05 నుంచి	శ్రీ రాక్షస నామ సంవత్సర మార్గశిర బ॥ సప్తమి: ఉ॥ 9-24 ఉత్తర: రా॥ 8-56 వ: రే॥ వ: ఉ॥ 6-25: మరల తె॥ 4-52 నుంచి 6-32 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

చెరకు రైతుల సాధక బాధకాలు

మన రాష్ట్రంలోని ముఖ్యమైన పంటలలో చెరకు ఒకటి. చెరకు సాగులో ఎన్నో ఇబ్బందులు వున్నప్పటికీ, ఉత్పత్తి చేసిన చెరకును మార్కెట్టుకు పంపడంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొనవలసివచ్చినప్పటికీ, చెరకు పంట లాభసాటి కావడంవల్ల చాలా మంది రైతులు ఇటీవల చెరకు తోటలు వేయడం పట్ల అధికాధికంగా ఆసక్తి చూపుతూ వచ్చారు.

ప్రస్తుతం సుమారు 104 లక్షల టన్నుల చెరకు ఉత్పత్తి అవుతుండగా, దానిలో 90 శాతం చక్కెర మిల్లులకు, ఒక శాతం ఖండ సారి మిల్లులకు, 58 శాతం పైగా బెల్లం తయారీకి వినియోగిస్తున్నారు.

నానాటికి పెరుగుతున్న చక్కెర, బెల్లం అవసరాలను దృష్టిలో పెట్టుకుని, చెరకు ఉత్పత్తిని మరింతగా పెంచాలని నిశ్చయించినట్టు మొన్న మంగళగిరిలో జరిగిన రాష్ట్ర బెల్లం చెరకు ఉత్పత్తిదార్ల మహాసభలో ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి వెల్లడించారు.

బెల్లం చెరకు సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతున్నమాట నిజమే; అది పెరగవలసిన అవసరం వున్నమాటకూడా నిజమే అయితే, తమ కష్టనిష్ఠురాలను గట్టిగా చెప్పుకొనడానికి తగిన యంత్రాంగం లేని ఈ రైతులు ఎన్నో చిక్కులను ఎదుర్కొంటున్నారు.

నిజానికి, బెల్లం ఉత్పత్తి ఒక విధమైన కుటీర పరిశ్రమవంటిది. చక్కెర మిల్లుల వరకే దానికి బారీ యంత్రాల అవసరం లేదు. చెరకు రసాన్ని తీయడానికి ఉపయోగించే "క్రషర్"లు మాత్రమే బెల్లం పరిశ్రమలోని యంత్రం. ప్రభుత్వంనుంచి రైతెన్సు లేనిదే ఈ "క్రషర్"ను ఉపయోగించడానికి వీలు లేదు. ఈ "క్రషర్"ల లైసెన్సులు రైతులకివ్వరాదని చక్కెర మిల్లులవారి ఒత్తిడి. ఇందువల్ల, "క్రషర్"ల లైసెన్సుల సంపాదనకు బెల్లం ఉత్పత్తిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. "క్రషర్"ల లైసెన్సు పద్ధతిని రద్దుచేసి, బెల్లం స్వేచ్ఛగా ఉత్పత్తి చేయడానికి అవకాశం కల్పించాలని రైతులు వెలిబుచ్చుతున్న కోరిక పరిశీలించదగింది.

పోతే, బెల్లం ఉత్పత్తిదార్ల పైనే ప్రభుత్వం ఇప్పుడు అరు శాతం పన్ను విధిస్తున్నది. ఇది సమంజసం కాదని, బెల్లం విక్రయ స్థానంలోనే దానిపై పన్ను విధించాలని రైతులు కోరుతున్నారు. ఈ ప్రతిపాదన-మొన్న మంగళగిరి మహాసభలో ఆర్థిక మంత్రి పేర్కొన్నట్టు—సానుభూతితో పరిశీలించదగింది.

అదే విధంగా చెరకు సాగు బడి వ్యయం పెరిగిపోయినందున, చెరకు కనీసపు ధరను టన్నుకు 150 రూపాయలుగా నిర్ణయించాలని, చెరకు రైతులకు కొన్ని ప్యాక్టరీలు విపరీతంగా బకాయిలు పడకుండా వారికి రక్షణ కల్పించాలని, అలాంటి బకాయిలపై రైతులకు పట్టీ పచ్చేటట్టు ప్రభుత్వం చూడాలని మంగళగిరి మహాసభలో చేసిన తీర్మానాలు కూడా న్యాయసమ్మతమైనవే.

చెరకు సాగు విస్తృతికి పథకాలు వేస్తున్న ప్రభుత్వం-ఆ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా వారికి సంతృప్తికరంగా పరిష్కరించినప్పుడే ఆ పథకాలు అమలుజరగడమైనా, అవి సత్ఫలితాలు యివ్వడమైనా.

28 వ తేదీన కాంగ్రెసు 90 వ వార్షికోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబరు 23— కాంగ్రెసుపార్టీ ఆవిర్భవించి ఈనెల 28 వ తేదీనాటికి 90 సంవత్సరాలు పూర్తి అవుతుంది.

తొలికొత్సవం నిర్వహణకు పార్టీ ఇప్పుడు కమిటీ విస్తృత కార్యక్రమాన్ని రూపొందించింది.

ఇన్ని సంవత్సరాలనుంచి కాంగ్రెసు పార్టీ చేసిన పోరాటాలను అగడించే కన్నోట్సుదు. శాస్త్రీయ సంగీత కార్యక్రమాలు రాజధాని నగరంలో, 75 వ ఫిబ్రవరి వరకు జరిగే వండేమాతరంతో పాటు ఏర్పాటుచేసినట్టు అమలుజరుగుతుంది.

సంక్షుప్త వార్తలు

అమెరికా విదేశీ సహాయం బిల్లు

వాషింగ్టన్, డిసెంబరు 23— రానున్న రెండేళ్ళ కాలంలో 310 కోట్ల డాలర్ల మేరకు విదేశాలకు సహాయం చేయడానికి ఉద్దేశించిన బిల్లుపై ప్రెసిడెంట్ ఫోర్డు సంతకం చేశారు. ప్రపంచంలో అతి పేదదేశాలకు సహాయం చేయడానికి ఈ మొత్తాన్ని వినియోగిస్తారు.

క్యూబా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా కాస్ట్రో

హవానా, డిసెంబరు 23— క్యూబన్ కమ్యూనిస్టు పార్టీ ప్రథమ కార్యదర్శిగా ప్రధాని ఫిడెల్ కాస్ట్రో తిరిగి ఎన్నికైనారు. కాస్ట్రో సోదరుడు రావుల్ కాస్ట్రో ద్వితీయ కార్యదర్శి పదవికి ఎన్నికైనారు. రావుల్ కాస్ట్రో ఉప ప్రధాని కూడా.

సిరియా ప్రెసిడెంట్‌తో ప్రధాని కరామీ చర్చలు

డమాస్కస్, డిసెంబరు 23 — లెబనాన్‌లో అంతర్యుద్ధానికి స్వస్తిచెప్పడానికై కొనవలసిన చర్యల గురించి లెబనాన్ ప్రధాని రషీద్ కరామీ నిన్న సిరియా ప్రెసిడెంట్ హఫీజ్ అసాద్‌తో చర్చలు జరిపారు.

చెక్-ఆఫ్ నిస్థాన్ వాణిజ్యం ఒప్పందం

ప్రాగ్, డిసెంబరు 23— చెకోస్లోవాకియా, ఆఫ్ఘనిస్థాన్‌లు నిన్న ఒక వాణిజ్య ఒప్పందం పై సంతకాలు చేసినట్టు టాస్ వార్తా సంస్థ తెలియ జేసింది. ఈ ఒప్పందం ప్రకారం రెండు దేశాల మధ్య వాణిజ్యం వచ్చే ఏడాది 13 శాతం పెరుగుతుంది.

అమెరికాలో గోధుమ ఉత్పత్తి

వాషింగ్టన్, డిసెంబరు 23-1976లో అమెరికాలో గోధుమ ఉత్పత్తి 150 కోట్ల బుషెల్స్‌కు కొద్దిగా తగ్గవచ్చునని అంచనా వేశారు. 1975 లో గోధుమ పంటకంటె ఇది కొమ్మిది శాతం తక్కువని వ్యవసాయశాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ఉద్రిక్త సడలింపుకు చర్యలు : గ్రోమికో వివరణ

మాస్కో, డిసెంబరు 23-మాస్కోలో గాని ప్రపంచంలో మరెక్కడైనాకాని ఉద్రిక్త సడలింపుకు సోవియెట్ యూనియన్ తాయత్తులు కృషి చేయుచున్నదని విదేశాంగ మంత్రి ఆండ్రీగ్రోమికో నిన్న రాత్రి చెప్పారు.

కాపు సారా తాగగా ఎనిమిది మంది మృతి

సేలం, డిసెంబరు 23— ఇక్కడకు 50 కిలో మీటర్ల దూరంలోవున్న సంతారీ మండలంలోని పల్లక్కల్పాలయం గ్రామంలో నిన్న పాయంత్రం కాపు సారా త్రాగిన ఎనిమిదిమంది మరణించినట్టు పోలీసు వర్గాలవారు తెలియజేశారు.

ఇడ్లీలో పౌష్టిక ఆహార శక్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 23— ఇండియన్ మైక్రోబ్యాక్టీరియా ఉపయోగించడంద్వారా పులియబెట్టి ఇడ్లీని పుష్టికరమైన ఆహారంగా తయారు చేయవచ్చు.

పై కోట్సులోని ఎంజైములు వల్ల ఇడ్లీలోని మాంసకృత్తుల బలం పెరుగుతుంది. ఇందులో ఆదనంగా ఇర్వు ఏడు వుండిపోవుచున్నవి. ఎప్పటివలెనే మామూలు.

మాంసకృత్తులు. కృత్రిమమాన్ను తేలికగా జీర్ణమైపోయి ఆహార పదార్థాలు మనుగుణాటివి తయారు చేయడానికి చుట్టుపక్కల పైక్రోబ్స్‌ను ఉపయోగించవచ్చునని సమితి పైక్రాణిక వంత్ర ప్రచురించిన వ్యాసాలవల్ల తెలుస్తున్నది.

పి. జి. తరగతులలో బోధనా భాష— కొన్ని ముఖ్య సూచనలు

ఇప్పుడు మన రాష్ట్రంలో విద్యాబోధన డిగ్రీ స్థాయి వరకు మాతృభాషలోనే జరుగుతోంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులు కూడా తెలుగులోనే జరుపవలసి వస్తుందని, ప్రస్తుతానికి ఇది హిస్టరీ, పొలిటిక్సులకు మాత్రమే పరిమితమౌతాయని విద్యామంత్రి ఈ సభ్యునే తెలియజేశారు.

ఈ విషయం విద్యార్థులలోను, అధ్యాపకులలోను కొంత భయాందోళనలను దాని తీసినట్లు వింటున్నాం. అనేక పత్రికలు కూడా దీనివల్ల రానున్న సమస్యలను గురించి విన్నవిప్రాయాలు వెలిబుచ్చడం, ప్రభుత్వాన్ని తొందరపాటు తగదని హెచ్చరించడం కూడా జరిగింది.

ఇంత ముఖ్యమైన విషయం గురించి నిర్ణయం తీసుకునే ముందు ప్రభుత్వం విద్యావేత్తలతో, నిపుణులతో సమగ్రమైన చర్చలు జరిపి వుంటుంది కనుక, అందరు చెప్పే సాధక బాధకాలన్నింటిని పరిశీలించడం జరిగే వుంటుంది కనుక, ఇక దాని మంచిచెడ్డల గురించి వ్యర్థ వాదాలయినవి చేయకుండా ఈ తీసుకున్న నిర్ణయం సక్రమంగా జరిగి సత్ఫలితాలను పొందడానికి కావలసిన కొన్ని ముఖ్య విషయాలను గురించి ఆలోచించడం సముచితం

మొదట ఇంటర్మీడియట్‌కి, తదుపరి డిగ్రీ స్థాయికి క్రమేణా తెలుగు బోధనాభాషగా ప్రవేశపెట్టినప్పుడు ఎలా అంచెలవారీ పద్ధతిలో జరిగింది. ఇంగ్లీషు మీడియంలో సీటు దొరక్కనో, దానికి కావలసినంత డబ్బు యివ్వలేకనోపోవడం వల్లనో తమ పిల్లలను తెలుగు మీడియంలో చేర్పించారే కాని, ఏ తల్లిదండ్రులు మనస్ఫూర్తిగా ఆ పని చేయలేదు. కారణం — వారికి మాతృభాషమీద అభిమానం లేకను కాదు. మాతృభాషలో విద్యాభ్యాసం ఎంత సుసాధ్యమో వారికి తెలియకనూ కాదు. మనరాష్ట్రం లాటివంటి అనేక రాష్ట్రాలు గల దేశంలో ఒక భాగమే అవడం వల్ల, తమ విద్యార్థుల భవిష్యత్తు ఎలా వుంటుందో అనే భయం తప్ప మరొకటిలేదు. నూనాలుగైదు సంవత్సరాలలోను ఈ పరిస్థితులలో ఎటువంటి మార్పు రాలేదు. అందువల్ల, ఆ సమస్య అలాగే వుండికూడా. దానికి తగిన పరిష్కార మార్గం దొరకక లేదు

విశ్వవిద్యాలయాల స్థాయిలో బోధనా భాష సమస్య జాతీయ భాష, జాతి సమైక్యం వంటి ముఖ్యమైన, జటిలమైన సమస్యలతో ముడివడి వుంది. అందరిని కలిసికట్టుగా తీసుకువెళ్లగల జాతీయ భాష ఇంతవరకు ఏర్పడలేదు జాతి మనది. స్వాతంత్ర్యం రాదడంతోనే దేశంలో హిందీ జాతీయ భాష కావడానికి తగిన వాతావరణం వుంది. అది దూరమైపోయినట్టు 15 సంవత్సరాల తరువాత హిందీని జాతీయ భాషగా చేయబోతే దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాలు ఆ ప్రయత్నాన్ని ప్రతిఘటించాయి.

భాషాభిమానం

భాషాభిమానం మతాభిమానం కంటె కూడా బలవత్తరమైంది. ఈ విషయం మొన్నటి బంగ్లాదేశ్ అవతరణతో సుస్పష్టమైనది. అప్పుడు తలెత్తిన పరిస్థితులను మార్చలేక ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మాతృభాషగాలేని రాష్ట్రాలన్ని కలిసి హిందీ జాతీయ భాష కావాలని కోరినప్పటికి ఆ పని జరగదని హామీ ఇచ్చారు. దీనివల్ల ఇప్పటికే, ఎప్పటికీ కూడా హిందీ అధికార భాష కాగల అవకాశాలు పూర్తిగా దూరమయ్యాయి. ఈ సమస్యా పరిష్కారానికి ఇక ఎప్పుడు ప్రయత్నంచేసినా అల్లరకల్లోలం తప్పదు. పరిష్కారంజరుగలేని ఒక సమస్యగా ఇది ఎప్పటికీ వుండిపోవలసిందే.

ఇది యిలా వుండగా, ఇంగ్లీషును పూర్తిగా కొంగిందడంవల్ల దేశవ్యాప్తంగా తరగతి గదుల్లోగల పరిస్థితులు తలెత్తగలవనే భయంతో ఇంగ్లీషును నిర్బంధ పాఠ్యాంశంగా కొనసాగించక తప్పలేదు. ఆ పరిస్థితులలో దీన్ని మించిన పరిష్కార మార్గం కనపడలేదు తత్ఫలితంగానే స్వాతంత్ర్యం వచ్చిన సుమారు ముప్పై ఏళ్ళ తరువాత కూడా ఇంగ్లీషును మనం వదవడం జరుగుతూనే వుంది. ఇది ఎంతో విగ్రహపడవలసిన

మన విద్యారంగం

విషయమని ఎంతో మంది భావించినా కూడా ఈ కారణాల వల్లనే మనం ఇంకా ఇంగ్లీషు వదుపుతున్నామేగాని అది అంతర్జాతీయ భాష కావడంవల్ల, కాస్త్య ప్రపంచానికి అది ఒక ద్వారం అవకంపల్ల మొదలైన అందరు ఏకరువు పెట్టే కారణాలవల్ల కాదేమోననిపిస్తుంది.

రష్యా, చైనా, జపాను దేశాలు ఇంగ్లీషు లేకపోతే మాత్రం అన్ని రంగాలలో ఎంతో పురోభివృద్ధి సాధించలేదా? అన్నది ఎంత నిజమైనా, ఇహ భాషా రాష్ట్రాలుగావున్న మన దేశ సమస్యలకు, ఆ దేశాల సమస్యలకు సంబంధం లేదు. ఆ విషయం ఇప్పుడు అప్రస్తుతం, అసందర్భం కూడా.

ప్రాంతీయభాషలో ఉన్నత విద్యాభ్యాసం చేసినట్లయితే, ఇతర రాష్ట్రాలలో వీరికి విద్యాసౌకర్యాలు, ఉద్యోగావకాశాలు అసలు లేకుండాపోతాయని, యూనియన్ పబ్లిక్ సర్వీసికమిషన్ జరిపే ఐ.ఎ.ఎస్. వంటి అఖిలభారత పరీక్షలు ఇప్పటికి ఇంగ్లీషులో తప్ప ఇంకా ఏ ఇతర భాషలలోను జరపడానికి వీలుపడకపోవడం వల్ల, మన విద్యార్థులకు ఎంతమాత్రం దేశస్థాయిలో ఉన్నతోద్యోగాలు పొందడానికి అవకాశం వుండబోదని, మనకు ముఖ్యంగాకనపడే ఇబ్బందులు.

దీనికి కూడా సమాధానం లేకపోలేదు. ఇది చాలా తక్కువమందికి సంబంధించిన సమస్య. పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులు చదువుతున్నవారిలో ఎంతమంది ఐ.ఎ.ఎస్. పరీక్షకు వెడుతున్నారు? ఆ వెళ్ళినవారిలో ఎంతమంది ఉత్తీర్ణులవుతున్నారన్నది వేరే విషయం. అది విద్యాప్రమాణాలకు సంబంధించినది. బోధనా భాష తెలుగు వున్నప్పటికీ డిగ్రీస్థాయి వరకు ఇంగ్లీషు చదువుతూనే వున్నారుకదా! ఆ భాషాజ్ఞానంతో దేశస్థాయిలో జరిపే రిక్రూట్‌మెంటులో వీరు మిగతావారికంటె ఎందుకు తీసిపోవాలి? అని ఒక అభిప్రాయం కూడా వుంది. ఇందులో కూడా సత్యం లేకపోలేదు.

కాని, ఇప్పుడున్న ఇంగ్లీషు విద్యాప్రమాణాలను పటిష్ఠంచేసి, పెంపొందించగలిగిన అవకాశం కూడా ఎంతైనా వుంది. అప్పుడే మనం ఆశించిన ఫలితాలు పొందగలుగుతాము

పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులలో బోధనా భాషగా తెలుగును ప్రవేశపెట్టడంవల్ల రాగల అనేక సమస్యలను జాగ్రత్తగాపరిశీలించి-వాటిని పరిష్కరించడానికి తగిన మార్గాలు ఆలోచించి చేసినట్లయితే, మొదట్లో కొన్ని ఇబ్బందులు, కష్టనష్టాలకు గురయినా క్రమేణా ప్రభుత్వం తన ఆశయాన్ని సాధించగలుగుతుం దనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. ఈ క్రింది అభిప్రాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసిన అవసరం ఎంతగానో వుంది.

1. ఇప్పుడు డిగ్రీ స్థాయివరకు తయారుచేసిన పాఠ్యగ్రంథాలు పండితులకు విడంగా లేవని ప్రత్యేకంగా బోధిస్తున్న అధ్యాపకుల నుంచి వినవస్తున్నది. అందువల్ల పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులకు కొనసాగిస్తే పుస్తకాలు ఇంకా ఎంతో జాగ్రత్తగా తయారు చేయవలసి వుంది. ఇది సాధించడానికి అవసరమైతే ఈ ప్రతిపాదనను ఒకటి, రెండు సంవత్సరాలు వాయిదా వేయవలసి వచ్చినా సరే అలా చేయడం మంచిది.

2. ఇప్పుడు డిగ్రీ తీసుకునేవారికి ఇంగ్లీషులో సరియైన 'స్టాండర్డు' వుండడం లేదు. దీనికి ముఖ్యమైన కారణం సరియైన పాఠ్యగ్రంథాలను ఎన్నిక చేయకపోవడం నిలబడుదాగా తగ్గించివేయడం వల్లనే కాబట్టి ప్రారంభించిన ఇంగ్లీషు చదువు 15 సంవత్సరాలయిన తరువాత కూడా తన భావాలని తక్కటి తప్పులు లేని భాషలో వ్యక్తంచేసే సామర్థ్యం సంపాదించలేకపోతుంటే మనం అనుసరిస్తున్న బోధనా పద్ధతులలోనే ఏదో లోపం వున్నదన్నమాట. ఇది పూర్తిగా మార్చి పూర్వపు ప్రమాణానికి తీసుకువెళ్ళడం ఎంతయినా అవసరం.

3. తెలుగు మీడియంలో చదివినవారికి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఉద్యోగ సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చింది. ఇదివారందు అన్ని ద్యా కుదు. ఎల్.ఐ.సి. ప్రభుత్వసంస్థలు ప్రయివేటు కంపెనీలుకూడా అదే మాదిరిగా చేసేటట్టు చూడాలి.

4. ఐ.ఏ.ఎస్. పరీక్షలు ప్రాంతీయ భాషలలో నయిన జరిపాలి. లేకపోతే రాష్ట్ర జ్ఞానంగల్గిన రిక్రూట్‌మెంట్ జరపాలి. దీనివల్ల ప్రమాణాలు దెబ్బతినక తప్పదు. పేరే గత్యంతరం లేదు. రిజర్వేషన్ వుండడంవల్ల ప్రమాణాలు పడిపోతే ఏమి చేస్తున్నామా?

5. మంత్రులు, శాసనసభ్యులు. ప్రభుత్వోద్యోగులు విధిగా వారిపిల్లలను తెలుగు మీడియం చదువులకే పంపాలి.

6. ఎన్లిస్ట్ స్కూల్సులోకూడా విధిగా తెలుగు మీడియం తరగతులే నడపాలి.

—శ్రీ అందవిలి సత్యనారాయణ

జపాన్‌కు రక్తచందనం ఎగుమతి చేసే అవకాశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 23— రక్తచందనం ఎగుమతిచేసే విషయమై జపాన్ బృందం ఒకదానితో రాష్ట్ర ప్రభుత్వం సంప్రతిలింపుడు జరుపుతున్నది.

అటవీ సంపద శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీమ్ అలీఖాన్‌తో నేడుఇక్కడ పత్రికల వారికి ఈ సంగతి చెప్పడిస్తూ, ఈ ఒప్పందం ఖరారయిన తర్వాత స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా ఈ ఎగుమతులను సంపాదించడం జరుగుతుందని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌నుంచి 125 టన్నుల రక్తచందనం కొనడానికి జపాన్ సుముఖంగా వున్నది. కాని, సాధారణ 75 టన్నులు మాత్రమే సమకూర్చగలుగు స్థితిలో రాష్ట్రప్రభుత్వం వున్నది కనుక తొలి అవకాశాలలో, పరిశీలించి రాజంపేట రాయలాపాలెం అడవులలో రక్తచందనం లభిస్తుంది. దేశంలో మరెక్కడా రక్తచందనం దొరుకదు.

ఎంత రక్తచందనం రాష్ట్రంలో లభించినది రాష్ట్ర ప్రభుత్వానికి సరిగా తెలియదు కనుక మన రాష్ట్రంలోని అడవులలో మొత్తం ఎంత రక్తచందనం దొరికేది లెక్కవేసేందుకు ప్రభుత్వం ఇప్పుడు పనిచేస్తూ జరిపిస్తుంది. రక్తచందనం చెట్లను అటవీ సంపద శాఖ ఇంతవరకు పడగొట్టడం లేదు. అటవీ సంపదశాఖ అధికారులు స్వాధీనపరచుకొన్న రక్తచందనం మాత్రమే మార్కెట్‌లో ఇప్పుడు లభిస్తుంది.

మన అడవులలో నుంచి చాటుగా రక్తచందనం చేరవేసేవారి అరాకి తెలియచేసేవారికి ఎదేనా బహుమతులు ఇస్తామని ప్రకటిస్తున్నట్టు అటవీ సంపద శాఖ మంత్రి చెప్పారు.

మన అడవులు నుంచి రక్తచందనాన్ని మద్రాసుకు దాటుగా చేరవేస్తున్నారు అక్కడినుంచి దానిని జపాన్‌కు ఎగుమతి చేస్తున్నారు. జపాన్‌లో దానితో సంగీత వాద్యాలను తయారుచేస్తారు ఒక టన్ను రక్తచందనం ఖరీదు పదిహేను వేల రూపాయలు బాంబుంది. "అది బంగారం" అని శ్రీ అన్వారి అన్నారు.

రాష్ట్రంలో రక్తచందనం కోతల అభివృద్ధిగురించి అడుగగా, ఇప్పుడు ప్రయోగాలు జరుగుతున్నాయని, వలితాలపై నడుచుదూదాలని మంత్రి చెప్పారు.

రిజర్వు అడవులను పరిరక్షించాలని, అట్టి అడవులు ఇక పడిపోనివ్వరాదని మంత్రివర్గం నిశ్చయించిందని మంత్రి చెప్పారు.

"రావణుడు మధ్యప్రదేశ్ పాంతం రాజు": శ్రీ సంకాలియా అభిప్రాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 23— రావణుడు మధ్యప్రదేశ్‌లోని ఒకానొక రాజ్యానికి రాజు దక్షిణభారతదేశంలో కాని, శ్రీలంకలో కాని ఆయన కే విధమైన సంబంధం లేదు.

నిన్న ఇక్కడ ఆధ్యయన బృందం సమావేశంలో వ్రసంగిస్తూ, వాల్మీకి రచించిన రామాయణంలోని అంశాలను పరిశీలిస్తే, రామాయణ కాలం క్రీస్తు తర్వాత 2-7 శతాబ్దాలమధ్య ఎప్పుడైనా కావచ్చునని సుప్రసిద్ధ పురాతత్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ సాంకాలియా నిన్న ఇక్కడ వివరించారు

రామాయణంలో వర్ణించిన అయోధ్య ఇనుములో చేసినదనీ, ఇనుము యుగం క్రీస్తుకుపూర్వం మొదటి శతాబ్దం తర్వాతి అరంభమైనదని అయన వివరించారు.

రామాయణంలో సీత దరించిన దుస్తుల వర్ణనబట్టి అని పట్టబట్టలని, పట్టుకాదా పై కాలాలివే అని అయన అన్నారు.

సీతకై అన్వేషించడంనించిగా తన దానవ బలగాన్ని అప్పగిస్తూ, పట్టిసు తీసిన వున్న ఒక లేఖ పట్టడానికి పెళ్ళవలసినది సుగ్రీవుడు చెప్పారని. ఆ పట్టడానికి రాయడానికి వాటిజ్య సంబంధాలుంటే వని, ఒకటి, మూడు శతాబ్దాల మధ్య కాలమని ఆయన అన్నారు.

రామాయణ వర్ణనలలో ప్రస్తావనకు వచ్చిన సాళ్ళవృక్షాలు మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, దక్షిణ బీహారులలో మాత్రమే కనిపిస్తాయి. అందులో పేర్కొన్న లంక మధ్యప్రదేశ్ ప్రాంతంలోనే వుండివుండాలి. మధ్యప్రదేశ్ ప్రాంతాలలో ప్రత్యేకించి వింధ్య పర్వత ప్రాంతాలలో పెక్కు లంకలున్నట్టు చరిత్ర తెలుపుతున్నదని అయన పేర్కొన్నారు.

రామాయణంతో సంబంధం గల ప్రాంతాలలో త్రవ్వకం

చండీఘర్, డిసెంబర్ 23— శ్రీరాముడు, దశరథులకు సంబంధం వున్న అయోధ్యలో రెండు బోట్ల త్రవ్వకాలు ప్రారంభిమౌతాయని సుప్రసిద్ధ పురాతత్వ శాస్త్రవేత్త శ్రీ బి.బి. లాల్ నేడిక్కడ ప్రకటించారు.

ఇండియన్ ఆర్కిలాజికల్ సొసైటీ ఎమిదవ వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ రామాయణంతో సంబంధంకల ప్రదేశాలన్నిటిలో సమగ్రంగా త్రవ్వకాలు జరిపించాలని సంకల్పించినట్టు శ్రీలాల్ పేర్కొన్నారు.

అయోధ్యపాటు జరిగే ఈ పరిశోధనలకు పురావస్తు శాఖ యు.పి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తాయి

శ్రీరాముడు, శ్రీకృష్ణుని తదనంతరి కాలానికి చెందిన వాడుగా చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు. వంశం గలవారిపక్షంలోనే పడు రాలో శ్రీకృష్ణుని జన్మభూమిలోను. అయోధ్యలో శ్రీరాముని జన్మ భూమిలోను త్రవ్వకాలు నిర్వహించగలమని అయన అన్నారు

అర్జెంటీనాలో తిరుగుబాటు దళం లొంగుబాటు

బ్యూనస్ ఎయిర్స్, డిసెంబరు 23— ప్రెసిడెంట్ పెరాన్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్న అర్జెంటీనా వైమానికదళంలోని తిరుగుబాటువర్గం నిన్న తెల్లవారు జామున ప్రభుత్వానికి లొంగిపోయినట్టు ఇక్కడ వెల్లడైంది.

ఎయిరోపార్క్ వైమానిక స్థావరంలో ఒక పేలుడు బ్రిగేడ్ భారత రాజధానం ఎయిరోపార్క్ నెలి ఉదయం 10845 గంటల సుమారు అధికారుల ఆజ్ఞలను తిరస్కరించిన పేలుడు అంగీకరించినట్టు అధికార వార్తాసంస్థ ప్రకటనవల్ల తెలుస్తున్నది.

జనవాక్యం

మామిడి తోటలకు వాణిజ్యపు పన్ను

మామిడి తోటల పెట్టుపాతం. సరాసరి పరిపాతం 10-12 అంగుళాలు వుంటుంది ఏ పంటలకు అడవైనకుమామిడికాక పోవడం చేత పూర్వులు మామిడితోటలను పెంచారు. ఇది పనరుగులేని పంట తోటల కాపు వాతావరణాన్ని బట్టి వుంటుంది. మామిడి తోటలు ఒక సంవత్సరం పండితే రెండు మూడేళ్లు సరిగా పండవు. వంట పట్టే తడుణం వేసవికాలం కాపడించేత గాలి వానల బెడద. పంటతగులు ఎక్కువగా ఉంటాయి. ఈ ప్రాంతంలో చాలా పరిచయమైన తోటలున్నాయి. అవి 60కి 60 విస్తీర్ణం పై బడినవి. బరంలేక పుష్ప విడగడ వస్తుంది. అందుచే కాపు చాలా తక్కువ. తోటలు వున్నాయని చెప్పుకోవడమే కాని, ఆదాయం తక్కువ.

తోటలు తోటవేసి పెంచిన అరు సంవత్సరాలవరకు చెట్టుకొదులుచాదుడు

రాష్ట్ర ప్రభుత్వం మామిడి తోటల అభివృద్ధి పథకం ప్రకారం అడవిమామిడి మొక్కలు నాటడం ప్రారంభించి అడవిమామిడి ఎకరాకు 19-20 చొప్పున పెంచారు. మొత్తం సుమారు ఎకరాలు ఉ 16-00 తేనె అయినది. ఇది పూర్తి కథనం వారిచే చెప్పి, ఒకసారి 1974-75లో ఎకరాకు కొద్దిగా పెంచడం చేత రైతు బాగా ఇబ్బందులు పాలయారు

1984 ఎకరాలకి పంట 1974-75 పూర్తిగా పూత సమయంలో మామిడి కూడా పోయినది. మిగిలినది గలిజాపల చెట్టుతిన్నది. దీనికి రోగ ప్రభుత్వం వారు హామీలు పంట అగు పంటలో ఇంత వరకు నిర్ణయం చేయలేదు. అలాగే పంటకు సందర్శకులు తక్కువ పంటకు పూరి రెమిడీస్ ఇవ్వడమునకు అర్థం లేదు. కాని మేము విచారాలు అలాగే తంగా సమాధాన చేస్తున్నారు.

ప్రభుత్వం ఎకరానికి ఇవ్వడం దులను గురించి 1984 వరకు వాటి వ్యయపరిస్థితి పూర్తి రెమిడీస్ సంవత్సరం దీనికి వాణిజ్యపు పంటగా పరిగణించవలసిన కోరుతున్నాము. ఇప్పుడు వున్న నిర్ణయానికే కొనసాగితే ప్రజలు రైతులు మామిడి తోటలను పరిరక్షించే పరిస్థితిరావచ్చు. ఆర్. సత్యనారాయణ మామిడిపూడి, కృష్ణాజిల్లా

ప్రభుత్వానికి అభ్యర్థన

ఈ సంవత్సరం పరి(వార్తా)పంటల పెట్టుకున్నవి కొన్నాళ్లలో దిగుమతి చేసుకోవలసిన అగ్గినవి.

మామిడి పంటకండించిన మామిడిమామిడి 2024 ఎకరాలకు పంట పెడుతు అయినవి పంటల పెట్టారు. ఈ సంవత్సరం 2312 ఎకరాలకు పెట్టుకోవడం జరిగింది. అంటే దిగుబడి సగం తగ్గినది. పెట్టుకోలేక పెట్టుకోలేక. ఈ సంవత్సరం రాలిపడి పోయినవి. ఇంకా.

ఈ పరిస్థితిలో ప్రభుత్వంలోను పంటను మామిడితో ఉత్పత్తులపైన శ్రద్ధను తగ్గించవలసివస్తున్నది. వారి ఉద్యోగులకు పని ఉన్నప్పటికీ, రైతులు దాటించవలసిన అడ్డాలు వస్తున్నవి.

కొన్నిచోట్ల తహసీలిదార్లు మైనరు పట్టాలు ఇవ్వడంలేదు. అన్నిచోట్ల తూమిరోకలిపి లేదని పట్టాలేటు చేస్తూ ఇవ్వడంలేదని అడ్డాపిస్తున్నారు.

ఈ అమలులన్నీ మార్చుకోవలసినవి. ఇంటమంటగా పంటలేకపోయినవి. కష్టము. పూర్తిగా రద్దుచేయవలసిన ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను.

రింగం వీరభద్రయ్య చౌదరి. పెదనందిపల్లు, కృష్ణాజిల్లా

లేని పాఠ్య గ్రంథం

ఆంధ్రదేశంలోని రెండవసంవత్సరం తెలుగు ప్రత్యేకభాగంగా అభ్యసిస్తున్న విద్యార్థులకు ఆటలకు "యువభారతి" పుస్తకాన్ని ఉంచలేదుకదిలో దోస్తు పరీక్షలు నిర్వహించారు ఎక్కడి విచారిస్తే ఆ పుస్తకము దొరకడంలేదు. వారి పేరు పగ్గరపడుతున్నాయి.

ఇంతమందుండు వున్న "భారత జనసమితి" వాడకాన్నే ఉపయోగించడం కూడా కీర్తియాలపడినా, రేపు విద్యార్థులు వాడి లేదేమో, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపకపోతుంటే ఆటి లేకుండానే ప్రశ్నపత్రాలు పూర్తిచేయడం ఎక్కడపడినవి కోరుతున్నాను.

వి. నారాయణరావు, గిద్దలూరు, ప్రకాశం జిల్లా

చిత్రసీమ

అదృష్టం పరించిన తార!

"నేనే నిప్పుడు తెలుగు బాగా మాట్లాడగలుగుతున్నాను. చదవడం, రాయడంకూడా వచ్చేసింది" అన్నారు జయమాలిని మద

విక్రయస్థానంలోనే బెల్లంపై పన్ను విధింపు ప్రతిపాదన

పరిశీలించగలమని మంగళగిరిలో రాష్ట్ర బెల్లం ఉత్పత్తిదారులమహాసభలో ఆర్థికమంత్రిహామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 22—గతంలో కాపనసభ తీర్మానించినట్లు రాష్ట్రంలోని ప్రైవేట్ చక్కెర మిల్లులను తగిన సమయంలో జాతీయం చేయడం తథ్యమని నేడు మంగళగిరిలో జరిగిన రాష్ట్ర బెల్లం చెరకు ఉత్పత్తిదారుల మహాసభలో ఆర్థికమంత్రి శ్రీ పి. రంగారెడ్డి చెప్పడం జరిగింది.

మంగళగిరి కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఆవరణలో జరిగిన ఈ మహాసభకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రస్తుతం బెల్లం ఉత్పత్తిచేసే రైతులపై విధించే పన్నులకు బదులు విక్రయస్థానంలో పన్ను విధించే పద్ధతి అమలును పరిశీలించగలమని శ్రీ రెడ్డి హామీ ఇచ్చారు.

అవసరమైతే జనవరి 15 లోగా చట్టాన్ని సవరించగలమని ఆయన అన్నారు.

ప్రస్తుతం బెల్లం ఉత్పత్తిదారుల నుంచి పన్నులు వసూలుచేయకుండా చూడాలని మహాసభ చేసిన విజ్ఞప్తిని మంత్రి తిరస్కరించారు.

రెవిన్యూశాఖ ప్రథమ కార్యదర్శి, పన్నుల అధికారులు, శాసనసభ్యులుకలిసి బెల్లం ఉత్పత్తిదారుల సమస్యలను పరిశీలిస్తున్నారని, వసూలుచేస్తున్న పన్నులను పంక్షేమ కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని మంత్రి అన్నారు.

పన్నుల రద్దు మినహా ప్రతివిధులు ఏమి కోరినా ఇవ్వడానికి సిద్ధంగా వున్నామని శ్రీ రెడ్డి అన్నారు.

గతంలో సుమారు నాలుగు లక్షల టన్నుల చెరకు ఉత్పత్తి అవుతుండగా, 30 శాతం చక్కెర మిల్లులకు, ఒకశాతం ఖండసారి మిలులకు, మిగతా ఇతర వినియోగాలకు, 50 శాతం బెల్లం తయారీకి వినియోగిస్తున్నట్టు మంత్రి తెలిపారు.

ప్రస్తుతం చెరకు ఉత్పత్తి 5½ లక్షల నుంచి ఏడు లక్షల టన్నులవరకు అధికం చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు శ్రీ రంగారెడ్డి చెప్పారు

రాష్ట్రంలో ఉత్పత్తిఅయ్యే చెరకులో 95 శాతం ఈ జిల్లాలో ఉత్పత్తి అవుతున్నదని, అమ్మకం పన్ను ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మల్టీవర్సస్ టాక్స్‌గా వసూలు చేశారని అనేక రూపాలుదాల్చి 1974 నాటికి మన ప్రభుత్వం బెల్లం ఉత్పత్తిదారులను మొదటి అమ్మకందారుగా పరిగణించి అమ్మకం పన్ను అదనభారం విధించిందని మంత్రి తెలియజేశారు

ఉత్పత్తిదారులు, వినియోగదారుల మధ్య అనేక రకాల దళారీలు తయారయ్యారని ఈ సమస్యను పరిశీలించి సక్రమమైన విధానం రూపొందించగలమని మంత్రి చెప్పారు. బెల్లం ఉత్పత్తికి క్రషర్ లైసెన్సులను ఇవ్వవలదని పెద్ద మిలులు స్థాపించేస్తే అనేక సందర్భాలలో ప్రభుత్వం రైతాంగానికి లైసెన్సులు జారీచేసినందని ఆయన చెప్పారు

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ప్రసంగిస్తూ, చక్కెరను విదేశాలకు ఎగుమతిచేసి 475 కోట్ల రూపాయల విదేశీమారక ద్రవ్యం సంపాదిస్తున్నామని, పన్నులద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 6 కోట్లు, కేంద్రానికి 150 కోట్ల రూపాయలు లభిస్తున్నదని తెలిపారు.

చెరకు రైతుల కష్టనష్టాలు తీర్చడానికి అక్రమ లాభాలు ఆర్జించే ఎందదార మిల్లులను జాతీయం చేయడమే ఏకైక మార్గమని ఆయన అన్నారు.

రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ టి. వి. కృష్ణారావు బెల్లం ఉత్పత్తి రుటీన్ పరిశ్రమగా పరిగణిస్తూ క్రమరీతిపై లైసెన్సుల విధానాన్ని వెంటనే రద్దుచేయాలని కోరారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు, కాపనసభ్యులు శ్రీ జి. వి. రత్నయ్య దేశంలోని చెరకుమండ దరిద్రతను వివరిస్తూ రైతులపై విధించే అమ్మకం పన్నును రద్దుచేయాలని కోరారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ కాసు వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులపై పన్నులు రద్దే పథకం పదినాడ్ అభ్యుదయకరమైన విధానాలు అవలంబించాలని కోరారు.

ఎం.ఎల్.ఎ. శ్రీ యడ్లపాటి వెంకట్రావు ప్రసంగిస్తూ ఆనకట్టల పరిశోధన కేంద్రం పరిధిలో రైతులకు అందాలని క్రషర్లపై లైసెన్సు విధానం రద్దు చేయాలని కోరారు.

ఎం. ఎల్. సి. శ్రీ పి. రాజగోపాల నాయుడు ప్రసంగిస్తూ, చెరకు పన్ను పల్లంలో రైతుపై వర్తించు పరిధిలో పెరగ లైసెన్సు విధానం అనవసరమని, పన్నులు వసూలు చేయడం విమ్మరించాలని కోరారు.

రాష్ట్ర లాంగ్ కిసాన్ ఫెడరేషన్ చైర్మన్ శ్రీ తాపిబాబి మహాసంఘ మాట్లాడుతూ, రైతులపై ఒత్తిడితెచ్చే పద్ధతిలోని ప్రగతిని రద్దుచేసి, అనుకూల చట్టాన్ని రూపొందించాలని కోరారు.

కాపనసభ్యులు శ్రీ ఎం. నాగిరెడ్డి, సర్వశ్రీ దంతా సత్యనారాయణ, అల్లాడి అప్పలస్వామి, పుల్లెల పద్మనాభరావు, కె. రామిరెడ్డి, ఆర్. గంగయ్య, ఎస్. వి. సుబ్బారావు తదితరులు ప్రసంగించారు.

రైతులకు మిలులు ఇవ్వవలసిన బకాయిలపై వడ్డీఇచ్చే విధంగా చట్టాన్ని సవరించాలని, రేవర్లై ప్రాంతాన్ని పల్లపట్టి మిలు ఏరియాగా ప్రకటించాలని, సుగర్ కేన్ డెవలప్‌మెంట్ బోర్డును, బెల్లం మార్కెట్ యార్డును మంగళగిరిలో ఏర్పాటుచేయాలని, కరెంటు వాడకంపై వెయ్యిరూపాయలు ఒకేసారి చెల్లించవలసిన విధానాన్ని రద్దుచేయాలని మహాసభ తీర్మానించింది.

చిత్తూరులోని పెద్దమాళ్ళ పరిశోధనా కేంద్రాన్ని పూర్తిస్థాయి కేంద్రంగా ఏర్పాటు చేయాలని, బెల్లం ఉత్పత్తిదారులపై విధించిన అదనపు పన్నును రద్దుచేయాలని 1974 నవంబరు నుంచి రైతులకు జారీచేసిన నోటీసులను ఉపసంహరించాలని కూడా కోరుతూ సదస్సు తీర్మానించింది.

చెరకు సాగుబడి వ్యయం అధికమైనందున చెరకు కనీస ధరను ఉన్ను 150 రూపాయలుగా నిర్ణయించాలని చల్లపల్లి చక్కెర ఫ్యాక్టరీ సుమారు 40 లక్షల రూపాయలు బకాయిలువుంచిన విధంగా మిలులు బకాయిలు పెట్టకుండా, రైతులకు రక్షణగా చట్టాన్ని సవరించాలని, బెల్లం తయారుచేసే క్రషర్లపై విధించిన లైసెన్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, చక్కెర మిల్లులు తమ మండలాలలో జనవరి 10, 1976 లోగా తమ ఉత్పాదక శక్తి సమసరించి రైతులతో ఒప్పందాలను చేసుకోవాలని, ఒప్పందంలో లేని చెరకును ఖండసారి మిల్లులకు పరపరా చేసే హక్కు రైతులకు వుండాలని మహాసభ తీర్మానాలలో కోరింది.

తొలుత మంత్రి, డి.ఆర్.టి. శ్రీ కె. ఎస్. శర్మ, సమాచార శాఖ డైరెక్టరు శ్రీమతి రాజ్యలక్ష్మి, పి.సి.సి. టి.డి. శ్రీ కృష్ణ ప్రతినిధి తదితరులు చనకాకానివద్ద నటుడు శ్రీ కృష్ణకు స్టూడియో నిర్మాణార్థం ఇచ్చిన స్థలాన్ని పరిశీలించారు.

గట్టి పిండాలు

మిలాన్, డిసెంబరు 22—న్యూయార్క్‌నుంచి 122 మంది ప్రయాణీకులతో ఇక్కడికువచ్చిన ట్రాన్స్ వరల్డ్ ఎయిర్ లైన్స్ జెట్ విమానం మిలాన్ విమానాశ్రయంలో దిగిన అనంతరం రన్‌వేపై దారి తప్పిన పరిణామంగా విమానం విచ్చిన్నమైనా ప్రయాణీకులంతా సురక్షితంగా వున్నారు.

కొద్దిపాటి గాయాలు తగిలినవారికి సమీపంలోని ఆస్పత్రిలో చికిత్స జరిగిందని, ఎవరి పరిస్థితి ప్రమాదకరంగా లేదని అధికారులు తెలియజేశారు

తిరిగి అక్కాయ్‌పన్ను విధించే అవకాశం

మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి వెలడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 22—అక్కాయ్‌పన్ను తిరిగి ప్రవేశపెట్టే అవకాశంవున్నట్టు మున్సిపల్ వ్యవహారాల శాఖమంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేడిక్కడి సూచనప్రాయంగా చెప్పారు.

ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వనరుల అభివృద్ధికి తీవ్రంగా కృషిచేస్తున్నట్టు తెలిపారు. నగరంలో ఆస్తిపన్ను కొత్త అంచనాలో మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయం 2.5 కోట్లకు పెరగగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

మొత్తంమీద కొద్ది సంవత్సరాలలో నగర కార్పొరేషన్ ఆదాయం ఎనుకోట్ల రూపాయలకు చేరే అవకాశం వున్నట్టు ఆయన చెప్పడంపోయారు.

నగరంలో మంచినీటి సమస్యలను ఆయన ప్రస్తావిస్తూ సింగూర్ మంచినీటి పరపరా పథకానికి ముఖ్యమంత్రి త్వరలో శంకుస్థాపన చేయగలరని చెప్పారు.

సింగూరు ప్రాజెక్టుతోపాటు మంజీరా నీటిని హుస్సేన్‌సాగర్, ఉస్మాన్‌సాగర్, చెరువులకు పరపరా చేయడం జరుగుతుందన్నారు. దీనికోసం మంజీరా ప్రాజెక్టు నీటి నిల్వ శక్తిని పెంచే ప్రతిపాదన వుంది.

ఈ ప్రాజెక్టు అమలులో నగరంలో మంచినీటి సమస్య పరిష్కారం కాగలదని శ్రీ సుబ్బారాయుడు అన్నారు.

మొన్న న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ ఫిలిం అవార్డుల ఉత్సవంలో ఉత్తమ దర్శకుడు ("సోనార్ కెల్లా")గా ఎన్నికైన శ్రీ సత్యజిత్ రేకు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ రజత కమలాన్ని, 20 వేల రూపాయల నగదు బహుమతిని అందజేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో ప్రింటింగ్ పరిశ్రమ అభివృద్ధికి కమిటీ

విజయవాడసభలో మంత్రిశ్రీకృష్ణారావుహామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 22—రాష్ట్రంలోని ముద్రణాలయాల స్థితిగతులను పరిశీలించి, వాటిని ఆధునికం చేయడానికి, అందుకు అవసరమైన ఆర్థిక సహాయం సమకూర్చడానికి గైడ్‌లైన్సులను రూపొందించడం కోసం ఒక కమిటీని ఏర్పాటుచేసే విషయం ప్రభుత్వం పరిశీలించగలదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నేడు హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ మాస్టర్ ప్రింటర్ అసోసియేషన్ తృతీయ మహాసభలో నేడు రెండవరోజు సాయంత్రం శ్రీ కృష్ణారావు ప్రసంగిస్తూ, పాఠ్య గ్రంథాల ప్రచురణను ఇంటి సరాలలోని ప్రెస్‌లకేకాక, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో వున్న ఉత్తమ ముద్రణాలయాలకు సముచితమైన పద్ధతిలో పంపిణీ చేయడానికి ప్రభుత్వం సంసిద్ధతను వ్యక్తం చేసింది. కాగితం పంపిణీకి ఇదివరకే ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రెస్‌లకు అవసరమైన కాగితం సహేతుకమైన పద్ధతిలో పంపిణీ చేయడానికి ఉద్యోగ్ గైడ్ సదస్సు జరుగుతున్నదని ఆయన తెలిపారు.

సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎ. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

హాట్ మెటల్ కంపోజింగ్ యంత్రాల ఫ్యాక్టరీ

వ్యాయశాఖ, ప్రింటింగ్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ అనీఫ్‌పాషా ప్రసంగిస్తూ ప్రింటింగ్ పరిశ్రమను అభివృద్ధిచేయవలసిన అవశ్యకతను నొక్కి చెప్పారు. ఇందుకు ఆధునిక యంత్రాలు అవసరమని, రాష్ట్రంలో హాట్ మెటల్ కంపోజింగ్ యంత్రాలనుఉత్పత్తిచేసే ఫ్యాక్టరీ ఏర్పాటుకు విదేశీ సహకారానికై సంప్రతింపులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. కొన్ని యంత్రాల దిగుమతికి అవసరమైన సౌకర్యాలు కల్పించవలసిన అవశ్యకతను కూడా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ముద్రణాలయాన్ని ఆధునికం చేయాలన్న ప్రయత్నం జరుగుతున్నదని శ్రీ అనీఫ్ పాషా తెలిపారు.

ప్రింటింగ్‌లో బహుమతులు

ప్రింటింగ్‌లో ఉత్తమమైన ప్రమాణాలు చూపినవారికి ప్రోత్సాహంగా ఏటా అవార్డులు యిచ్చే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తుందని ప్రింటింగ్ పరిశ్రమ అభివృద్ధికి ఈ తర్క దోహదం చేయగలదని ఆయన ఆశించారు.

హైదరాబాదులో ప్రింటింగ్ టెక్నాలజీ స్కూలు ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నదని, ఇది త్వరలోనే ఏర్పాటు కాగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలోని ప్రెస్‌లకు ప్రభుత్వం యిచ్చే ప్రింటింగ్ పర్యుకు రేట్ల విషయంలో ప్రత్యేక పరిగణన చూపడం జరుగుతుందని ఆయన హామీ యిచ్చారు.

మహాసభల సందర్భంగా ప్రచురించిన ప్రత్యేక సంచికను మంత్రి ఆవిష్కరించారు. అంతకుముందు శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ న్యాయశాఖ మంత్రికి వినతిపత్రం సమర్పించారు. ప్రింటర్స్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయన మంత్రికి వివరించారు.

నేటి సాయంత్రంతో ముగిసిన రెండు రోజుల సభలలో 500 మందికిపైగా ప్రతినిధులు అనక్తితో పాల్గొన్నారు.

సంగీత దర్శకుడు వసంతదేశాయ్ మృతి

బొంబాయి, డిసెంబరు 22—ప్రముఖ మ్యూజిక్ డైరెక్టరు శ్రీ వసంత కృష్ణ దేశాయ్ నేడిక్కడ మరణించారు

61 సంవత్సరాలవారు శ్రీ దేశాయ్ బ్రహ్మచారి. మహారాష్ట్ర కానసమండలి సభ్యుడుగా కొంతకాలంఉన్నారు. శ్రీ దేశాయ్‌కి ఎమ్మెస్ అవార్డు కూడా లభించింది

శ్రీ దేశాయ్ నాలుగు దశాబ్దాలపాటు సంగీత దర్శకుడుగా పనిచేశారు. హిందీ మూవీ భాషలో 65 వరకు చిత్రాలకు ఆయన సంగీతం సమకూర్చారు.

ప్రధాని 20అంశాల ఆర్థిక కార్యక్రమాలపైకొత్త దేశభక్తి గీతాన్ని రికార్డుచేసి ఇంటికి తిరిగివచ్చి తాను వుంటున్న భవనంలో లిఫ్టు సంభవించిన ప్రమాదంలో శ్రీ దేశాయ్ మరణించారు.

ఒక మూకీలో చిన్న పాత్ర దండడం ద్వారా 1927లో శ్రీ దేశాయ్ సినీ జీవితం ప్రారంభమైనది. 'ఆయోధ్యాచా రాజా' అనే మరాఠీ టాకీకి మొట్టమొదటి నారిగా సంగీత దర్శకత్వం నిర్వహించారు

శ్రీ దేశాయ్ సంగీత దర్శకత్వం నిర్వహించిన చిత్రాలలో 'అమర్‌భూపాలీ' 'ఝుంనక్ ఝుంనక్ పాయల్ బాజే' 'దో అంఖే బారా హాత్', 'సౌరంగ్' "గుడ్డి" ముఖ్యమైనవి.

శ్రీ దేశాయ్ ఇటీవల "స్టేట్ మ్యూజిక్ డైరెక్టరేట్" గౌరవ చీఫ్‌గా నియమితులైనారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్.బి. చవాన్ జోహార్లు

"శ్రీ దేశాయ్ మనకిక లేరు. అయితే జాతికి అంకితంచేస్తూ ఆయన అనేకసారిగా సంగీతం సమకూర్చిన పాటద్వారా ఆయన చిరకాలం మనతోనే వుంటారు అని శ్రీ వసంత దేశాయ్‌కి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ జోహార్లు అర్పించారు.

మనుగూరు గనుల సమీపంలో ఐదు కోట్ల ఖర్చుతో కొత్త పట్టణం

నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

కొత్తగూడెం, డిసెంబరు 22—ఇక్కడికు నాలుగు కిలోమీటర్లదూరంలో మునుగూడు బొగ్గు గనుల సమీపంలో ఐదుకోట్ల ఖర్చుతో నిర్మించతలపెట్టిన ప్రకాశంనగరుకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ ఈ కొత్త గనులు నాలుగో దేశంలో సింగరేణి గనులను మించి అభివృద్ధిచెందే అవకాశాలున్నాయని అన్నారు.

ఈ శంకుస్థాపన సందర్భంగా జరిగిన సభకు శ్రీ తోటకూర వెంకటస్వామి అధ్యక్షతవహించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ కోట పున్నయ్య మాట్లాడుతూ బొగ్గుగనులకు నిలయమైన ఈ ప్రాంతాన్ని పూర్తిగా అభివృద్ధిచేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎట్టుదలతోవున్నాయని అన్నారు.

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ మనుగూడు బొగ్గుగనులనుంచి వచ్చే ప్రణాళికా కాలంలో ఏటా పదిలక్షల టన్నుల మేరకు బొగ్గు లభించగలదని అన్నారు.

ఆరవ పంచవర్ష ప్రణాళిక కాలంలో 2.5 లక్షల టన్నుల బొగ్గు త్రవ్వకం జరుగగలదని అందనా వేయడం జరిగిందని. ఈ గనులలో 2.5 కోట్ల టన్నుల బొగ్గు లభించగలదని ఆశించడం జరుగుతున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

సింగరేణి అప్పగింతకు రాష్ట్రం వైముఖ్యం

సింగరేణి గనులను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖం కాదని, కేంద్ర ప్రభుత్వసంస్థల యాజమాన్యంలో, నిర్వహణలో ఉన్న అనేక బొగ్గు గనులకంటె సింగరేణి గనులు సమర్థంగా నిర్వహించబడుతున్నాయని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.

ఈ గనులవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా కోటి రూపాయలు నెమ్ము రూపంలో లభిస్తుందని. ఈ సొమ్మును ఈప్రాంతంలో రోడ్డు సౌకర్యాల విస్తరణకు వినియోగించడం జరుగుతుందని ఆయన అన్నారు.

సింగరేణి గనుల సంస్థ సాధించిన ఫలితాలను ముఖ్యమంత్రి ప్రశంసించి బదవ ప్రణాళిక లక్ష్యాలను ఈ సంస్థ గడువుకుముందే సాధించిందని అన్నారు.

పదిలక్షల రూపాయల ఖర్చుతో నిర్మించతలపెట్టిన కమ్యూనిటీ హాలు అన్ని క్రీడలకు, గిరిజన యువకులకు వ్యవసాయంలో శిక్షణయిచ్చే శిబిరానికికూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

గుజరాత్ కె.ఎం.ఎల్.పిలో చీలిక ప్రమాదం

అహ్మదాబాద్, డిసెంబరు 22—గుజరాత్ రాష్ట్రాలు, జిల్లా పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసు విజయం సాధించడంతో రాష్ట్రంలో జనతాఫ్రంట్ మంత్రివర్గాన్ని సమర్థిస్తున్న కిసాన్ మజ్దూర్ లోక్‌పక్షలో విభేదాలు పొడచూపుతున్నాయి.

ప్రస్తుతం రద్దుచేయవలసిందిగా కె. ఎం. ఎల్. పి. కార్యదర్శులలో ఒకరైన శ్రీ పాటిభాయి ఫటేల్ నిన్న ఒక ప్రకటనలో కోరారు.

దేశంలో కాగితం ఉత్పత్తి అభివృద్ధికి పథకం

—అధికార ప్రకటన—వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 22 — విద్యారంగానికి ప్రింటింగ్ పేపర్, వ్రాత కాగితం తగినంతగా సరపరా చేయవలసిన ప్రాధాన్యతని దృష్ట్యా ప్రభుత్వం కాగితం ఉత్పత్తి అభివృద్ధి చేయడానికి విస్తృత పథకాన్ని రూపొందించినట్టు అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

దేశంలోని కాగితం పరిశ్రమకు తగిన ఉత్పత్తి శక్తి వున్నప్పటికీ, ఉత్పత్తిని ఏడాదికి 20 వేల టన్నులకు పరిమితం చేశారు. అయితే రెండు లక్షల టన్నులకు పైగా కాగితం అవసరాలున్నాయి.

పెక్కు చర్యలు తీసుకున్న ఫలితంగా కాగితం ఉత్పత్తి రెండు లక్షల టన్నులకు పెరిగింది.

తక్కువధర్యలో ఉత్పత్తి గణనీయంగా పెంచడానికి అవకాశాలున్నచోట కొన్ని ఎన్నికచేసిన ఫ్యాక్టరీలకు యంత్రాలు, సామగ్రి దిగుమతిచేసుకొనడానికి అనుమతించారు. ఈ పథకం 19 ఫ్యాక్టరీలకు వర్తిస్తుంది.

ఈ పథకంవల్ల కేవలం రెండుకోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఖర్చుతో 1,25 000 టన్నుల కాగితం అదనంగా లభిస్తుంది. ఈ విస్తరణ పథకం 1976 లో పూర్తి అవుతుంది.

ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటికే 50 వేల టన్నుల కాగితం అదనంగా ఉత్పత్తి అవుతున్నది.

అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు. ఇప్పటివరకు ప్రపంచబ్యాంకి పథకంక్రింద భూమి తనఖా బ్యాంకులు ట్రాక్టర్ల కోసం 20 003 దరఖాస్తులు స్వీకరించాయి

వీటిలో 933 మంది దరఖాస్తుదారులకు వచ్చే జూన్‌లోగా ట్రాక్టర్లు లభిస్తాయి. మిగిలిన దరఖాస్తుదారులకు, కొత్త పథకాన్ని అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ ఆమోదించిన తర్వాత ట్రాక్టర్లు ఇస్తారు.

ఫ్రంట్ మంత్రివర్గంలో కేరళ కాంగ్రెసుకు రెండు స్థానాలు

ఢిల్లీలో తుది చర్చల అనంతరం ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెంబర్ 22— కేరళలో అధికారపక్షమైన యునైటెడ్ ప్రంటుకు, కేరళ కాంగ్రెసుకు మధ్య తుది దశ సమావేశం ఒప్పందం ఫలితంగా కేరళ మంత్రివర్గంలో ఇద్దరు కేరళ కాంగ్రెసు ప్రతినిధులను ఈనెల 26వ తేదీన చేర్చుకొనడం జరుగుతుంది.

కేంద్ర నాయకులతో ఈ సమస్యపై నేడు చర్చలు జరిపిన అనంతరం కేరళ కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎ. సి. జార్జి నేడు కేంద్రమంత్రి శ్రీ కె. సి. పంత్ ఇంటిలో విలేకరులతో మాట్లాడుతూ, వచ్చే ఎన్నికలలో వివిధ పార్టీలకు కేటాయించవలసిన స్థానాల విషయంలో, స్వీకరించవలసిన విషయంలో ఒప్పందం కుదిరిందని వివరించారు.

విధాన విషయంలో ఏర్పడిన కొన్ని మౌలికమైన విభేదాల ఫలితంగా 1964 లో తాము కాంగ్రెసునుంచి విడిపోయామని. తాము ఏ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తున్నామో వాటిలో కొన్ని ప్రదానిఅధిక కార్యక్రమంలో చేర్చబడ్డాయి. మంత్రి వర్గంలోచేరి ప్రజాస్వామ్య శక్తులను బలపరచాలని తమపార్టీ నిర్ణయించిందని ఆయన అన్నారు.

తమ పార్టీ ప్రత్యేకతను, రాజకీయాలలో దాని ప్రాధాన్యతను కూడా ఈ ఒప్పందంలో గుర్తించడం జరిగిందని ఆయన అన్నారు.

సమస్తిపూర్ కేసుపై జనవరి 20 నుంచి విచారణ

పాట్నా, డిసెంబరు 22 — మాజీ రైల్వే మంత్రి ఎల్.ఎన్. మిశ్రా మృతికి దారితీసిన సమస్తిపూర్ బాంబు కేసుపై స్పెషల్ జుడిషియల్ మేజిస్ట్రేటు కోర్టులో వచ్చే నెల 20వ తేదీ నుంచి ప్రారంభమవుతుంది.

రైతులచే ట్రాక్టర్ల కొనుగోలుకు కొత్త పథకం

కేంద్ర భూమి తనఖా బ్యాంకిచే తయారీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 22—రైతులు ట్రాక్టరు కొనుగోలు చేయడంకోసం ఆంధ్రప్రదేశ్ కేంద్ర భూమి తనఖా బ్యాంకు ఒక నూతన పథకాన్ని రూపొందించింది

ఈ పథకంకోసం 310 లక్షల రూపాయలు ఖర్చుచేసే ప్రతిపాదన వుంది.

ఈ పథకాన్ని ఆమోదం నిమిత్తం అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్‌కు పంపారు. ఇప్పటివరకు ప్రపంచబ్యాంకి పథకంక్రింద భూమి తనఖా బ్యాంకులు ట్రాక్టర్ల కోసం 20 003 దరఖాస్తులు స్వీకరించాయి

వీటిలో 933 మంది దరఖాస్తుదారులకు వచ్చే జూన్‌లోగా ట్రాక్టర్లు లభిస్తాయి. మిగిలిన దరఖాస్తుదారులకు, కొత్త పథకాన్ని అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ ఆమోదించిన తర్వాత ట్రాక్టర్లు ఇస్తారు.

దుకాణాలలో మోసాలుచేసే ముఠా

న్యూఢిల్లీ, డిసెంబరు 22—నలుగురు విదేశీయులతో సహా ఏడుగురు మోసకారుల ముఠాను నేడు పట్టుకున్నట్టు పోలీసులు తెలియజేశారు ఈ ముఠా ఢిల్లీ, జైపూర్, ఆగ్రా, శ్రీనగర్, బొంబాయిలలో నేపాల్, బాంగ్‌కాక్, హాంగ్‌కాంగ్‌లలో పెద్ద దుకాణాలవారిని మోసగించి లక్షల రూపాయల విలువైన వస్తువులు సంపాదించినట్టు అరోపణ.

న్యూయార్క్‌లోని అమెరికన్ ఎక్స్‌ప్రెస్ ఇంటర్నేషనల్ కార్పొరేషన్ న్యూఢిల్లీలోని శాఖద్వారా తన కార్డులిచ్చే ఇద్దరికి ఇచ్చిన క్రెడిట్ కార్డులను ఈ ముఠా సంపాదించి వాటిని తనతో గల విదేశీ వస్తువుల సహాయంతో ఉపయోగించి మోసం చేసినట్టు న్యూఢిల్లీ పోలీసు సూపరింటెండెంట్ చెప్పారు.

జైపూర్‌లోని చేతివస్తువుల ఎంపోరియం యజమాని తన దుకాణంలో కొనుగోళ్ళకోసం వచ్చిన మిస్ ఫ్రాన్సెసా గురించి పోలీసులకు సమాచారం చేశాడు. ఆమె ఈ ముఠా సభ్యురాలు. ఇది తెలుసుకున్న ఫ్రాన్సెసా షాపులోనుంచి పారిపోయింది. తత్పూర్వ ఆమెను పొరబాటుగా అరెస్టు చేశారు.

ఆమెపై పోలీసులు జరిపిన విచారణలో ఈ మోసా కార్యకలాపాలు వెల్లడయ్యాయి. ఆ తర్వాత పోలీసులు యూరోపులోని ఇతరులను కూడా అరెస్టు చేశారు.

సంగీత దర్శకుడు వసంతదేశాయ్ మృతి

బొంబాయి, డిసెంబరు 22—ప్రముఖ మ్యూజిక్ డైరెక్టరు శ్రీ వసంత కృష్ణ దేశాయ్ నేడిక్కడ మరణించారు

61 సంవత్సరాలవారు శ్రీ దేశాయ్ బ్రహ్మచారి. మహారాష్ట్ర కానసమండలి సభ్యుడుగా కొంతకాలంఉన్నారు. శ్రీ దేశాయ్‌కి ఎమ్మెస్ అవార్డు కూడా లభించింది

శ్రీ దేశాయ్ నాలుగు దశాబ్దాలపాటు సంగీత దర్శకుడుగా పనిచేశారు. హిందీ మూవీ భాషలో 65 వరకు చిత్రాలకు ఆయన సంగీతం సమకూర్చారు.

ప్రధాని 20అంశాల ఆర్థిక కార్యక్రమాలపైకొత్త దేశభక్తి గీతాన్ని రికార్డుచేసి ఇంటికి తిరిగివచ్చి తాను వుంటున్న భవనంలో లిఫ్టు సంభవించిన ప్రమాదంలో శ్రీ దేశాయ్ మరణించారు.

ఒక మూకీలో చిన్న పాత్ర దండడం ద్వారా 1927లో శ్రీ దేశాయ్ సినీ జీవితం ప్రారంభమైనది. 'ఆయోధ్యాచా రాజా' అనే మరాఠీ టాకీకి మొట్టమొదటి నారిగా సంగీత దర్శకత్వం నిర్వహించారు

శ్రీ దేశాయ్ సంగీత దర్శకత్వం నిర్వహించిన చిత్రాలలో 'అమర్‌భూపాలీ' 'ఝుంనక్ ఝుంనక్ పాయల్ బాజే' 'దో అంఖే బారా హాత్', 'సౌరంగ్' "గుడ్డి" ముఖ్యమైనవి.

శ్రీ దేశాయ్ ఇటీవల "స్టేట్ మ్యూజిక్ డైరెక్టరేట్" గౌరవ చీఫ్‌గా నియమితులైనారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్.బి. చవాన్ జోహార్లు

"శ్రీ దేశాయ్ మనకిక లేరు. అయితే జాతికి అంకితంచేస్తూ ఆయన అనేకసారిగా సంగీతం సమకూర్చిన పాటద్వారా ఆయన చిరకాలం మనతోనే వుంటారు అని శ్రీ వసంత దేశాయ్‌కి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ జోహార్లు అర్పించారు.

హత్యచేసి నగలు అపహరించిన వ్యక్తికి జీవిత ఖైదు

చిత్తూరుజిల్లా సెషన్స్‌జడ్జితీర్పు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చిత్తూరు, డిసెంబరు 23—చిత్తూరు చాపడిపేరిలోని ముదుగేరి ముదలి తమూరుడు వెంగముత్తు, ముదలిని హత్యచేసి 14 వేలరూపాయల విలువగల బంగారు నగలు వగైరా అపహరించిన నేరానికి వెంగల్ ఎట్ జిల్లాలోని పేట కండ్రిగపల్లి పేట గ్రామవాసి నెండిగల్ నివాసి తొట్టి వెంకన్న కుమారుడు చిన్నరాజుకు చిత్తూరుజిల్లా, సెషన్సు జడ్జి శ్రీ కె.

తణుకు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

రె.నం. నెం. 1170/75-5 తి. 22-12-75

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు తాలూకా. తణుకు గ్రామ పంచాయతీ ఈ దిగువ సుదిహరించిన ఆయిటములకు సీలు పెండిస్తు. పదిమంది గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసరువారిచేగాని లేక వారి అనుమతివొందిన మరియొకరిచేగాని గ్రామ పంచాయతీ కార్యాలయములో ది 3-1-1976 తేదీ శనివారం సాయంత్రం గం॥ 4-00ల వరకు స్వీకరింపబడి. అదే రోజు సాయంత్రం గం॥4-30 కు బహిరంగ వేలంలో పెండిస్తుంది. ఏదేట్టు కట్టని పెండిస్తు స్వీకరింపబడవు. మిగిన విషయములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలమందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరము	దరావతు సొమ్ము
1.	తణుకు గ్రామపంచాయతీ ఒంటి ఎద్దుతో లాగుడు తుక్కు బంతుల అడుగుభాగం కొత్త ఇనుపరేకు మరియు ఏంగిలను చేయుట మరియు మైనరు రిపేర్లు చేయుటకు	రు. 25/-
2.	తణుకు గ్రామ పంచాయతీ ఇండ్లకు దోడు నెంబరు పేట్లు మరియు వీధి పేర్లబోర్డులు నిలంరంగుపై తెలుపు అక్షరములద్వారా పేర్లు వ్రాయుచేయుగలందులకు	25/-

(సం) ఎస్. జగన్నాధరావు,
స్పెషల్ ఆఫీసరు, గ్రామ పంచాయతీ, తణుకు.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 8/1975

దిగువ తెలియపర్చబడిన పనులకు సీలువేసిన టెండర్లు 5-1-1976 తేదీ గం. 15-00 ల వరకు డివిజనల్ ఇంజనీరు/బిల్డింగ్/దక్షిణ మధ్య రైల్వే/విజయవాడ వారిచే కోరబడుచున్నవి.

వ.నెం.	పనియొక్క పేరు	పని యొక్క సుమారు విలువ	ఎర్నెస్టు మనీ
	గూడూరు-విజయవాడ సెక్షన్:	రు.	రు.
1.	వెంకటాచలం మరియు మనుబోలు స్టేషన్ (NR 5)ల మధ్య ప్రస్తుతం వున్న నెం. 105 లెవల్ క్రాసింగ్‌కు బదులుగా కి.మీ. 153/3 4 వద్ద ఆర్ సి సి. బీమ్సు మరియు స్లాబ్‌తో ఎఫోబ్ రోడ్-ఓవర్ బిడ్జి-2/13 71 M. Skew (2×9, 695 M Sq)	4,10,000/-	10 250/-

టెండరు పారములు-స్వయంగా పొందగోరినచో టెండరు పేపర్లు పెట్ ఒకటికి రు. 10/-లు 3-1-75 తేదీ గం. 15.00 ల వరకు పోస్టుద్వారా పొందగోరినచో 30-12-75 తేదీ గం. 15-00 ల వరకు. 14/- లు చిప్ కాషియర్, దక్షిణ మధ్యరైల్వే. సికింద్రాబాద్ మరియు డివిజనల్ కాషియర్, డి. విజయవాడ. హుబ్లీ మరియు షోలాపూర్ లేదా దక్షిణ మధ్యరైల్వేలోని ఏ స్టేషన్ మాస్టరుకైనా చెల్లించి. అందుమీదట పొందిన రశీదు టెండరు పారములకొరకు పెట్టుకొనే అభ్యర్థనతోపాటు జతపరచి-దిగువ పంతకముదారుని కార్యాలయము నుండి పొందవచ్చును.

ఈ కార్యాలయమునకు నేరుగా చెల్లింపరాదు. ఈ సొమ్ము వాపసు ఇవ్వబడదు.

ఎర్నెస్టుమని 5-1-1976 తేదీ గం 14.00ల లోపు డిపాజిట్ చేయాలి. టెండరు 5-1-1976 తేదీ గం. 15.30 లకు తెరువబడును.

డివిజనల్ ఇంజనీరు,
బిల్డింగ్ / విజయవాడ

PUB 387/75-76

విశాఖపట్టణం పోర్టు ట్రస్టు

ఇంజనీరింగ్ డిపార్టుమెంటు

దిగువ తెలియపరచబడిన పనులకొరకు విడివిడిగా సీలువేసిన టెండర్లు అనుభవమున్న కంట్రాక్టర్లనుండి పనుల తెరువుగా తెలియపర్చబడిన తేదీలలో మ॥ గం. 3-00 ల వరకు కోరబడుచున్నవి.

వ. నెం.	పనియొక్క పేరు	ఎస్టిమేటు విలువ —	టెండరు తీసుకొనుటకు గడువు —	టెండరు ఫారము —
1.	పన్-ఎన్-సీ అంకణానికు పోయేదారి రామకృష్ణ మిషన్ అంకణము నుండి సుమారు 1 కి. మీ. దూరము టిచ్ రోడ్ వెడల్పు చేయుట రీచ్-I	రు. 4,57,100/-	30-12-75	రు. 25-00
2.	—డిటో— రీచ్-II	4,57,100/-	30-12-75	25-00
3	మునిసిపల్ స్టేడియంనకు ఎదురుగా వున్న ప్రాంతం లెవలింగ్ మరియు హార్డ్ సర్ఫేసింగ్ చేయుట మరియు షావులు నిర్మించుట (72 Nos. గ్రౌండ్ ఫ్లోర్)	16,21,500/-	2-1-76	50-00
4	మునిసిపల్ స్టేడియమునకు ఎదురుగా వున్న ప్రాంతంలో రెస్టారెంట్, సర్వీస్ డ్రెయిన్సు, స్టాలమ్ టాయిలెట్ డ్రెయిన్, పబ్లిక్ టాంక్ ఎర్పాటు చేయుట	2,03,200/-	2-1-76	25-00
5.	హౌరా బ్రిడ్జి సమీపంలో ట్రాఫిక్ అంక్షన్ పెట్టు చేయుట	59,250/-	2-1-76	10-00

టెండర్లు పైన తెలియపర్చబడిన తేదీలలో మ॥ గం. 3-05ల తర్వాత అప్పటికి హాజరు అయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు తెరుచుటకు నిర్ణయించబడిన తేదీలలో టెండరు చేయుట జరిగేయబడదు. పైన పేర్కొన్న తేదీ. సమయము తర్వాత చేరు టెండర్లు అంగీకరింపబడవు. టెండరు పారముల కొరకు తూ మధ్యనే పొందిన సాల్వెన్సీ సర్టిఫికేటు ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెటులోనాటు టెండరుదార్లు తాము ఈ తరహా పనులను చేసి వున్నట్లుగా ధృవ పత్రములు దాఖలుచేయాలి. సంస్థలు అయినచో పైనాబోలోపాటు పార్టనర్‌షిప్‌డీడ్ కూడా దాఖలుచేయాలి.

టెండరు పెట్టదలచుకొన్నవారు పైన తెలియపర్చబడిన జూనియర్ అడ్వయిజరీ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసరు. విశాఖపట్టణం పోర్టు ట్రస్టు (అలకే పన్:385) వారికి చెల్లించి అందుబాటులో పొందిన రశీదు. టెండరుపారముల కొరకు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టుట్రస్టు విశాఖపట్టణం వారికి పెట్టుకొనే దరఖాస్తుకు జతపర్చాలి. పోస్టుద్వారా క్రింద రు. 10/-లు అదనంగా చెల్లించిన యెడల టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడును. టెండరు డాక్యుమెంట్లు మరియు పోస్టలు చార్జీల క్రింద చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

చీఫ్ ఇంజనీర్

గోగు పంట ఉత్పత్తిదార్ల ఇబ్బందుల పరిష్కారానికి కృషి

ఆమదాలవలసజూట్ కార్పొరేషన్ చైర్మన్ హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, డిసెంబరు 23— జూట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ వైద్యనాథన్ సేన్‌జూట్ కార్పొరేషన్ లిమిటెడ్. ఆశయాలగురించి ప్రస్తావించి, కార్పొరేషన్ సమస్యలు సమావేశపై చర్చలు జరపడమే కాక, గ్రామంలోని పేద మెస్టా (గోగు) ఉత్పత్తిదారులతో సమావేశం సంబంధాలను పెంపొందించుకొని వారి సమస్యల పరిష్కారానికి, రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడమే వారి ధ్యేయమని అన్నారు.

ఆమదాలవలసలో మొన్న జరిగిన గోగు ఉత్పత్తిదారుల సభలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాలను తెలియజేశారు.

మెస్టా ఉత్పత్తిదారులసమస్యల పరిశీలనకై తాను ఇంతవరకు బెంగాల్ ఉత్తర, దక్షిణ ప్రాంతాలు బీహార్; ఒరిస్సా, త్రిపుర రాష్ట్రాలలో పర్యటించినట్లు, మొదటి సారిగా ఆంధ్రప్రదేశ్‌ను సందర్శిస్తున్నట్లు శ్రీ సేన్ తెలిపారు.

పేదరైతులను దూరాన్నుండి వచ్చి కలుసుకోవడానికి వారిని వివిధ రీతులలో పీడిస్తున్నారని అన్నారు. రైతులను దళారుల బారినుండి విముక్తి కల్పించడానికి జూట్ కార్పొరేషన్ జూట్ వ్యాపారాన్ని చేపట్టి రైతులవద్ద కొన్న ఉత్పత్తులకు సరియైన ధరకట్టి అప్రకారంవారికి డబ్బు చెల్లిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

అయితే, రైతులకు కార్పొరేషన్ పథకపరి సౌకర్యాలు కల్పించలేదని శ్రీ సేన్ చెప్పారు.

రైతులకు తగు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందించేటట్లు చేయడానికి తాను ఇటీవల రాష్ట్రముఖ్యమంత్రితోను, వ్యవసాయ శాఖ మంత్రితోను సంప్రతింపులు జరపానని, వారు అందుకు అంగీకరిస్తూ ప్రభుత్వం నుండి రైతులకు తగు సహాయం అందేటట్టు చూస్తామని తనకు హామీయిచ్చారన్నారు.

పథకం పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు అధ్యక్షతవహిస్తూ, మెస్టా పంట రాష్ట్రంలో ప్రాముఖ్యం కలిగిన ఒక వాణిజ్య పంటగా పేరుపొందిందని, ఈ పైర్లను రెండు-రెండున్నర లక్షల ఎకరాలు వేస్తున్నారని, 4.5 లక్షల టన్నుల మెస్టాధార (గోగువార) ఉత్పత్తి అవుతున్నదని అన్నారు.

మెస్టా (గోగు) పంట జనుము పంటకు ప్రత్యామ్నాయ పంట కావడంవల్ల, దానికి మిల్లులలో గిరాకి వున్నదని శ్రీ రాజగోపాలరావు పేర్కొన్నారు. అయితే, గోగుపంట పండించే రైతులకు గోగు సాగువల్ల ఎలాంటి ప్రయోజనం వుండడం లేదు అని అందుట గోగు ఉత్పత్తుల ధరలు చాల స్వల్పస్థాయిలో వుండడమే ముఖ్య కారణం అని అంతేకాక ఈపంట ఎండింపే రైతుల ప్రయోజనాలవల్ల మిల్లుల యజమానులు ఎలాంటి లాభాలు పొందడంలేదని అన్నారు. ఈ పరిస్థితి ఇది ఒకరంగా ఇకముందు కూడా కొనసాగితే గోగు పంట ఎండించే రైతులు దానికి వ్యవస్థి చెప్పే పరిస్థితి ఏర్పడగలదని శ్రీ రాజగోపాలరావు హెచ్చరించారు. పేదకౌలుదారు తరతరాలుగా ఆర్థికపరమైన విషయంలో జరిగిన ఎన్నాళ్లు దీనికి కూడా పరిష్కారం చేయాలని ఆయన కోరారు. గోగు పంట ఎండించే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులగురించి ఆయన ప్రస్తావించి వాటి పరిష్కారానికి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేస్తూ కొన్ని సూచనలు చేశారు.

వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె. కృష్ణంరాజు మాట్లాడుతూ, గోగు సాగు విస్తీర్ణాభివృద్ధికై శ్రీకాకుళంలో ఒక స్పెషల్ ఫ్యాక్టరీ ప్రారంభించడం అవసరం అని అన్నారు.

సాలూరులో ఒక జూట్ మిల్లు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ఆయన చెప్పారు.

ఆమదాలవలస జూట్ పరిశోధన కేంద్రం రిసెర్చి ఆఫీసర్ శ్రీ పి. అప్పారావు జూట్ కార్పొరేషన్ చైర్మన్‌కు స్వాగతం చెప్పారు.

ఈ పథకం శ్రీకాకుళం జిల్లాలోని 200 మంది మెస్టా ఉత్పత్తిదారులు హాజరయ్యారు. జూట్ కార్పొరేషన్ మార్కెటింగ్ మేనేజరు శ్రీ జె. సి భట్టాచార్య వందన సమర్పణ చేశారు.

కొత్త ఆర్థిక కార్యక్రమంపై కోరాడ బృందం నృత్య నాటిక ప్రదర్శన

స్థానిక మునిసిపల్ హైస్కూలు క్రీడా స్థలంలో గత 18 వ తేదీన కేంద్ర క్షేత్ర ప్రచార శాఖ యూనిట్ ఆధ్వర్యాన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంపై నాట్యాచార్య కోరాడ నరసింహారావు బృందం వారి నృత్యనాటక ప్రదర్శనం జరిగింది.

ప్రదర్శనానికి ముందు రాష్ట్ర పిడియం ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి యాదవ్ ప్రేక్షకుల నుద్దేశించి ప్రసంగిస్తూ, ఈ కొత్త ఆర్థిక కార్యక్రమాన్ని వివరించేందుకు ఉపకరించిన ఈ మాదిరి సాంస్కృతిక కార్యక్రమాలు రాష్ట్రంలోని పెక్కు ప్రాంతాలలో నిర్వహించడం అన్నారు. ఆర్థిక కార్యక్రమం అమలుకు తోడ్పడవలసిందని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నృత్య ప్రదర్శనకు హాజరయిన ప్రముఖులలో పార్లమెంటు సభ్యులు శ్రీ బి. రాజగోపాలరావు వున్నారు. జిల్లా ప్రచార శాఖ అధికారి శ్రీ ఎం వెంకటేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

13 వ తేదీన ఆమదాలవలసలో శ్రీ కోరాడ బృందంవారి నృత్య ప్రదర్శనలు కొనసాగింది.

రాష్ట్ర కార్మిక మంత్రికి శ్రీ శయన యువజన సంఘం విజ్ఞాపన పత్రం

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్యకు శ్రీకాకుళం డాక్టర్ సాహెబ్ పేటలోని శ్రీ శయన సంఘం తరపున సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. మోహన్‌రావు ఇటీవల అందచేసిన ఒక విజ్ఞాపన పత్రంలో శ్రీ శయన కులస్తులను గుర్తించి వారికి తగిన జీవితాలు చేర్చాలని కోరారు. డాక్టర్ సాహెబ్ పేటలోని శ్రీ శయన కులస్తులను ఆర్థికంగా వెనుకబడినవారుగా పరిగణించి. వారికి ఇళ్ళ స్థలాలు యివ్వాలని వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన మంత్రికి విజ్ఞప్తిచేశారు.

"స్వర్గం నరకం" చిత్రంపై వ్యాస రచన పోటీ

నెల్లూరు, డిసెంబరు 23— "స్వర్గం నరకం" చిత్రంపై నెల్లూరు సినిమాటిక్స్ అకాడమీ (నెప్కా) వారు వ్యాసరచన పోటీని నిర్వహిస్తున్నారు ఎగ్జిబిట్ డినెంబరు 30 లోగా అందేటట్టు 'నెప్కా' ఎన్. బి. విథి, నెల్లూరు-1 కు పంపాలి.

విజేతలకు 30వ తేదీ రాత్రి పెరిగ్రాం ద్వారా తెలుపబడుతుంది. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుంటాయి. బహుమతులు జనవరి 1న ఉదయం 11 గంటలకు నెల్లూరులో 'నెప్కా' ఏర్పాటుచేస్తున్న "స్వర్గంనరకం" చిత్రం యూనిట్ అభినందన సభలో చిత్రం లోని తారలచే బహూకరింపబడుతాయి.

గుంటూరు జిల్లా సంగం జాగర్లమూడిలో ఆంధ్రబ్యాంకి కొత్తశాఖకు ప్రారంభోత్సవం చేస్తున్న శ్రీపతి లక్ష్మీరమణరావు

దుర్బలవర్గాలకు ఇచ్చిన భూముల వినియోగంపై సర్వే

కడపలో ఆర్థికమంత్రి శ్రీ రంగారెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, డిసెంబరు 23— ఇక్కడ రోడు భవనాలశాఖ గెస్టుహౌస్ ఆవరణలో ఇటీవల జరిగిన సభలో రాష్ట్ర ఆర్థిక సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి హరిజనులు తదితర దుర్బల వర్గాల వారికి ఇళ్ళస్థలాలు, వ్యవసాయభూముల పట్టాలను పంపిణీచేశారు.

తరువాత ఆయన ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో వి దుర్బల వర్గాల వారికి ఇంతవరకు 12 లక్షల ఎకరాలు ప్రభుత్వం భూములను పంపిణీచేసిందని, అయితే, ఆ భూములు పొందినవారిలో ఎంతమంది వాటిని వినియోగించుకొని ఆర్థికపరమైన పద్ధతులలో సర్వే జరిపించాలని మంత్రి శ్రీ పి రంగారెడ్డి జిల్లా కలెక్టర్లు, పరిపత్తుల చైర్మన్లను కోరారు.

దీనివల్ల భూముల పంపిణీ, తదుపరాయ పరిస్థితులు, వాటి కారణాలు వెలుగులోకి రాగలవని ఆయన అన్నారు. ఈ సర్వే కార్యక్రమాన్ని దార్యత కలిగిన అధికారులు, అనధికారులు క్రమపద్ధతిలో నిర్వహించడం అవసరం అని మంత్రి చెప్పారు. ఈ సర్వేలో వ్యవసాయ భూములు పొందిన దుర్బల వర్గాలవారు భూములను సాగులోకి తీసుకొనిరావడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలు దృష్టికి రాగలవన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో దుర్బలవర్గాలవారికి ప్రభుత్వం భూముల పంపిణీ కార్యక్రమం 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలులోకివచ్చకముందు నుంచి కొనసాగుతున్నదని, ఈ భూములతోపాటు ఇళ్ళస్థలాల పంపిణీచేయడం కూడా జరుగుతున్నదని ఆయన పేర్కొంటున్నారు.

పట్టణ ప్రాంతాలలో తలెత్తిన ఇళ్ల కొరత సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని, రాష్ట్ర హౌసింగ్ బోర్డు ద్వారా చౌక ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్న ఆదేశంలో ప్రభుత్వం వున్నదని మంత్రి చెప్పారు.

కడప జిల్లాలని పన్నకొరు, చిన్న రైతుల జీవన పరిస్థితులు పెంచగుదలకై సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీ సంస్థ చేపట్టే కార్యక్రమాల గురించి ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా అయిన జిల్లా అధికారులకు కొన్ని సూచనలు చేశారు.

పథకం కడప కలెక్టరు శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి అధ్యక్షతవహిస్తూ జిల్లాలో ఒకే రోజున దుర్బలవర్గాలవారికి 49 వేల ఇళ్ళస్థలాలు పట్టాలను పంపిణీచేసిన తొలియ స్థాయిలో జిల్లా ఒక రికార్డును సృష్టించిందని అన్నారు. ఇక ముందు కూడా ఇదేవిధంగా ఇక్కడి భూములు పంపిణీ కార్యక్రమం కొనసాగగలదని అయిన చెప్పారు.

మంత్రి శ్రీ రంగారెడ్డి కడప కలెక్టరు శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి కృషిని ప్రస్తుతించారు.

తరువాత కడప జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డి మాట్లాడారు. జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ ఎం. ఎస్. నిదేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

బ్యాంకి ఋణాల పంపిణీ

రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి గత 19న ఇక్కడ జరిగిన సభలో జిల్లాలోని వివిధ దుర్బలవర్గాల వారికి స్టేట్ బ్యాంకి, సిండికేట్ బ్యాంకి, సెంట్రల్ బ్యాంకి మంజూరు చేసిన ఋణాలకు సంబంధించిన బాండ్స్ ఉత్తరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయిన ప్రసంగిస్తూ దుర్బలవర్గాల వారికి ఈ విధంగా తోడ్పడుతున్నందుకు బ్యాంకుల అధికారులను అభినందిస్తూ ఇదే విధంగా ఇకముందు కూడా ఈ వర్గాల వారికి సహాయ సహకారాలు అందచేయవలసిందని వారిని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సహాయపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక వనరుల పంపిణీలో భూదానకార్యకర్తలతోడ్పాటు

యాదగిరిగుట్టలో మంత్రి శ్రీ నరసారెడ్డి విజ్ఞప్తి

భువనగిరి, డిసెంబరు 23— ఆర్థిక వనరుల సమాన పంపిణీకి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు భూదానోద్యమ కార్యకర్తల సహకారం, సహకారం ఎంతో అవసరమని భూదాన రజతోత్సవం పండుగలా నల్లగొండజిల్లా భువనగిరి తాలూకా యాదగిరిగుట్టలో ఏర్పాటుచేసిన రెండు రోజుల భూదాన కార్యకర్తల రెండవ శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తూ మొన్న రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ ఏ. నరసారెడ్డి విజ్ఞప్తిచేశారు.

శ్రీ నరసారెడ్డి తమ ప్రసంగంలో నీతి, నిజాయితీ, త్యాగశీలతతో పనిచేసే కార్యకర్తలకు అనుకితమైన గౌరవ మర్యాదలు ప్రాప్తిస్తాయని భూదాన కార్యక్రమ లక్ష్యసిద్ధికి పెక్కు మంది అంకితభావవలసిన అవసరం వున్నదని, నిస్వార్థహృదయత, సమ సమాజ స్థాపనకు భూదాన కార్యకర్తలు అవిరళమైన కృషి చేయవలెనని, సమస్యల పరిష్కారం, ఆర్థిక, రాజకీయ, మానవీక మార్పులు అత్యంత అవసరమని వక్కాణించారు.

80 శాతం ప్రజలు పనుగడకోసం భూమిని ప్రధాన ఆధారంగా చేసుకున్నారని, 65 శాతం భూమి కేవలం 16 శాతం జనాభా చేతిలో వుండిగా, 35 శాతం భూమి మాత్రమే 84శాతం మంది చేతిలో వున్నదని. ఈ పెద్ద అగాధం శ్రేయోరాజ్య స్థాపనకు గట్టి అవరోధంగా వున్నదని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ గాంధి స్మారక నిధి అధ్యక్షులు శ్రీ కేతిరెడ్డి కోదండరామిరెడ్డి కిరిరాధిపతిగా వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ భూదాన బోర్డు అధ్యక్షులు శ్రీ సి. పి. బారి కిరి లక్ష్యాలను వివరించారు భూదాన పాదయాత్ర బృందంనాయకులు శ్రీ జి. మాణిక్యరావు తమ పర్యటనానుభవాలను తెలియచేశారు. శ్రీ ఆర్. కె రాం కూడా మాట్లాడారు.

భువనగిరి భూదాన రజత జయంతి ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ కె. పురుషోత్తమరెడ్డి తొలుత స్వాగతంపలికారు.

నల్లగొండజిల్లా, ఇన్‌చార్జ్ కలెక్టర్ శ్రీ ఎం. నారాయణరావు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ రవీంద్రనాథ్, చర్మకర్తల సంఘం అధ్యక్షులు శ్రీ పురుషోత్తంరెడ్డి, భువనగిరి కేంద్ర సహకార బ్యాంకి అధ్యక్షులు టి. లక్ష్మారెడ్డి ప్రభృతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యానగరం

ఇటీవల నెల్లూరు జిల్లా విద్యానగరం ఎర్పాటైన కవి శ్రీ నరాల రామారెడ్డి ఎస్. టి. కె ఆర్ సైన్స్ ఆర్ట్స్ కాలేజీలో తెలుగు నారదర్శక సంఘం అధ్యక్షులు అధ్యక్షతనం చేశారు. కళాశాల వ్యవస్థాపకులు "ఎద్దుశ్రీ" నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి అనధికారిక సమావేశం జరిపారు.

నిజామాబాద్‌జిల్లాలో ఆరు సూత్రాల పథకం నిధులు

—ఖర్చు చేయడం లేదని విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాద్, డిసెంబరు 23— ఆరు సూత్రాల ప్రణాళిక అమలుకు ఈజిల్లాలో పట్టి చర్యలను తీసికోవడం లేదని, కేటాయించిన నిధులను ఖర్చుచేయడం లేదని తెలియచేస్తున్నది.

తెలంగాణా ప్రాంతం అభివృద్ధిశాఖకు చైర్మన్ శ్రీ పి. జగన్నాథరావు అధ్యక్షతన నిజామాబాద్‌లో ఇటీవల జరిగిన ఆరు సూత్రాల ప్రణాళికతో సంబంధించిన జిల్లా అధికారుల సమావేశంలో. అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంలో జరుగుతున్న పొరపాటులన్నిటిని తీవ్రంగా విమర్శించడం జరిగినది.

నిధుల కొరతవల్ల అభివృద్ధి కార్యక్రమాలు జరగడం పరిపాటి. కాబట్టి పెంజూరైన లక్షలాదిరూపాయలను ఖర్చుపెట్టకుండా ఏదో కంటితూకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారని కఠినమైన విమర్శ వచ్చినది.

చిన్న నీటివనరుల అభివృద్ధికి కేటాయించిన రు 4,69,000లలో రు 1,03000 మాత్రమే ఖర్చయినది.

పామాయిల్ తోటల త్రవ్వకానికి మంజూరైన రు 1,35,000లలో రు 50,011లు మాత్రమే ఖర్చు అయినవి.

మండలీటీ తోటల త్రవ్వకానికి మంజూరైన లక్ష రూపాయలలో రు 15,286లు మాత్రమే ఖర్చు అయినది.

గ్రామీణ విద్యుదీకరణకు, పరిశ్రమల స్థాపనకు కేటాయించబడిన రు 5,56,000; రు 58,000లు మొత్తం ఖర్చుకాలేదు.

మత్స్య పరిశ్రమ అభివృద్ధి కృషి

నిజామాబాద్, డిసెంబరు 23-జిల్లాలో మత్స్య పరిశ్రమ మంజీరా నది, 1,805 పెద్ద, చిన్న నీటి వనరుల మీద ఆధారపడి వున్నది. జిల్లాలో తాలూకాల సహకార సంఘాలు వున్నాయి. నిజాంసాగరులో చేపలను ఎగుమతికి తాలూకాలకు 1974-75లో 173 లైసెన్సులను ఇచ్చారు.

నిజాంసాగరువద్ద వాలుగు ఉన్నుల చేపలను విలవచేసే వసతి సౌకర్యకల్పనాన్ని నిర్వహిస్తారు.

అర్మూరు, బన్సువాడ పంచాయతీ సమితులలో ప్రత్యేకంగా మత్స్య శాఖ విస్తరణాధికారులను నియమించారు.

దాళ్వాసాగు

నిజామాబాద్, డిసెంబరు 23— దాళ్వా పంట కాలంలో మొత్తం అధికారులకు వరి విత్తనాలు పాడవలసినవియు, గత సంవత్సరం కంటె 15 శాతం అధిక ఉత్పత్తిని పొందించవలెనని ఈ జిల్లాలో నిర్ణయం తీసుకున్నారు

అధిక రాబడికి నిచ్చే వరిని 2,200 హెక్టార్లలో, జొన్నను 3,500 హెక్టార్లలో, మొక్క జొన్నను 850 హెక్టార్లలో, గోధుమను 2,200 హెక్టార్లలో ఉపయోగించడానికి లక్ష్యంగా నిర్ణయించారు.

రబీ పంటకాలంలో 15 ప్రదర్శన క్షేత్రాలను నిర్వహించడానికి నిధులను, సబ్సిడీని మంజూరుచేశారు.

తగినన్ని మంచి విత్తనాలు లభ్యం కాకపోవడం అధికోత్పత్తికి ఆటంకంగా వున్నదని, ఈ రబీ పంటకాలంలో శనగ, మినుము, పెసర పంటలలో కొన్ని మంచి రకాల ఉత్పత్తిని హెచ్చించడానికి ప్రతి హెక్టారుకు రు. 150లు సబ్సిడీ ఇవ్వడం జరుగుతున్నది. అన్నిసమితులలో స్వాయత్త పథకం 1,500 ఎకరాలలో పనులు జరుగుతున్నారు. అన్ని సమితులలో మొత్తం 17,246.231 ఉన్నుల ఎరువులను రబీ పంటకాలంలో రైతులకు సరఫరాచేస్తారు.

విత్తనాల కొరకు మూడు లక్షలు, ఎరువుల కొరకు రు. 20 లక్షలు. సస్యరక్షణ ఔషధాలకు రెండులక్షలు. మొత్తం రు. 25 లక్షలను స్వల్పకాలిక ఋణాలను వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఇస్తారు.

ధాన్యం ధర హెచ్చింపు: ప్రభుత్వానికి కర్షక సమాజ్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ఎతిరిది)

హైదరాబాదు, డిసెంబరు 23— హైదరాబాదు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. వెంకటరెడ్డి అధ్యక్షతన చేవెళ్ళతాలూకా కర్షక సమాజ్ మొన్నసమావేశమై లెవీ ధాన్యం ధర పెంచాలని, వ్యవసాయానికి ఉపయోగించే విద్యుచ్ఛక్తికి రేటు పెంచకూడదు అని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

ఎరువులు క్రిమిసంహారక మందులు, వ్యవసాయక పనిముట్ల, ధరలు తగ్గించాలని, ఎతి గ్రామపంచాయతీ అధ్యాన్నాన ఒక ట్రాక్టరు వుండే విధంగా పథకాలు చేయాలని, రైతులకు పాసుబుక్కులు ఎర్పరచి, ఋణ సౌకర్యం కలిగించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో జానపదమండలి సభ్యుడు కర్షక సేవాసమాజ్ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ కె. ప్రభాకరరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

తిరుపతిరావు మృతికి శ్రీ నివర్తి సంతాపం

హైదరాబాదు, డిసెంబరు 23— జానపద మండలి సభ్యుడు శ్రీ ఆర్. తిరుపతిరావు మృతిపట్ల (గాయకుడు) సంతాపం వ్యక్తం చేస్తూ లెజిస్లేటివ్ కౌన్సిలి చైర్మన్ శ్రీ పి వర్తి వెంకటసుబ్బయ్య మొన్న కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

విశాఖపట్నం సెంట్రల్ జైలు అనధికార విజిటర్లు

హైదరాబాద్, డిసెంబరు 23— రాష్ట్ర ప్రభుత్వం, విశాఖపట్నం సెంట్రల్ జైలుకు ఈ క్రిందివారిని అనధికార విజిటర్లుగా నియమించింది:

పద్మశ్రీ డాక్టర్ ఎస్. రామారావు (మాజీ డి.ఎం.ఓ) జెన్నా సూర్యనారాయణ (జిల్లా పరిషత్ సేవా సంఘం కార్యదర్శి) ఎస్. సోమయాజులు (అడ్వొకేట్) డి. సత్యనారాయణ (యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు) డాక్టర్ రామసుబ్బారావు (మాజీ డి.ఎం.ఓ.) శ్రీమతి కిరుంటాల నాయర్ (రెడ్‌క్రాస్ వింగ్ కార్యదర్శి) శ్రీమతి యు. లక్ష్మీరమణమ్ (అనకాపల్లి రఘురామ్ హోమ్స్ యజమానురాలు).

నంద్యాల సూపర్ బజార్ అభివృద్ధి

ఋణ సేకరణకై తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, డిసెంబరు 23— నూతన బడ్జెట్‌లో ఆరుగు ఉద్యోగుల నియామకంపై నిన్న ఇక్కడి జరిగిన నంది సూపర్‌బజారు డైరెక్టర్ బోర్డు సమావేశంలో పెద్ద గందరగోళం జరిగింది.

పబ్లిక్‌కలెక్టరు శ్రీ ప్రియదర్శిదాస్ ఉద్యోగులను నియమించడంపై సమావేశంలో వివాదం చెలరేగింది.

నియామకాలలో హరిజనులకే ప్రాముఖ్యం ఇవ్వాలని డైరెక్టరు సూచించారు. అందుమీదట సబ్‌కలెక్టరు మూడు నియామకాలను రద్దు చేసి అభ్యర్థులను నిర్ణయించడానికి ఏడుగురు సభ్యులతో కమిటిని నియమించారు.

ప్రభుత్వం నుంచి 3 లక్షలు, కె డి సి. బ్యాం

పర్షియన్ సింధుశాఖ దేశాల పెట్టుబడులకు అవకాశాలు

ఢిల్లీలో ప్రధాని ప్రత్యేక ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 23— తమ లను అరబ్ దేశాలు ఎలా పరిగణించే దనన్ని, ముఖ్యదేశంలో పెట్టుబడులకు వినియోగించుటానికి పర్షియన్ సింధుశాఖ దేశాలకు ఇష్టం లేకపోతే, ఆ దేశాల ధనాన్ని, ఇండియా సాంకేతిక నైపుణ్యాన్ని మరొక దేశంలో వినియోగించుటానికి అవకాశాలు ఎక్కువగా వున్నాయని ప్రధాన మంత్రి ప్రత్యేక ప్రతినిధి శ్రీ మహమ్మద్ యూనస్ తిన్న ఇక్కడి చెప్పారు.

ఢిల్లీ టెలివిజన్ ఇంటర్వ్యూలో ఆయన ఆలా వివరించారు. కొలది సంవత్సరాలలోనే ఈ పెట్టుబడులవల్ల దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టం కాగలదని మరొక దేశంలో పెట్టే పెట్టుబడులవల్ల ఎంత ప్రయోజనం కలుగుతుందో అంతే లాభాలు ఇండియాలో వినియోగంవల్ల సింధుశాఖ దేశాలకు లభించగలవనికూడా ఆయన పేర్కొన్నారు.

శ్రీ యూనస్ ఇటీవల పశ్చిమదేశాలలో కొన్ని దేశాలు, అమెరికాలో ఇటీవల పర్యటించారు.

ఉపఖండంలోని ఇటీవల పరిణామా

ఇమ్మంలో 45 పేలుడు వాయువుల బట్టతో నిర్మించిన కర్నూర్పు మహిళా మండలి భవనానికి ప్రారంభోత్సవం చేసున్న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, మంత్రి శ్రీ దనమోలు వెంకట్రావుగారు కూడా ఫొటోలో చూడవచ్చు.

"పాలస్తీనా ప్రజల హక్కులను గుర్తించాలి"

ఇజ్రాయెల్ కు పోప్ పాల్ విజ్ఞప్తి

వాటికన్ సిటీ, డిసెంబరు 23— పాలస్తీనా ప్రజల హక్కులను, వారి ఆశలను గుర్తించడం ద్వారా పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పవలసిందిగా ఇజ్రాయిల్‌కు పోప్ పాల్ విజ్ఞప్తిచేశారు.

క్రిస్మస్ పండుగ్వలో ఆయన ఒక సందేశం పంపుతూ పాలస్తీనా ప్రజల సంక్షేమం ఇజ్రాయిల్ గుర్తించాలని కోరారు.

"తూర్పు టిమోర్ నుంచి వెంటనే సేనల ఉపసంహరణ జరగాలి": ఇండోనీసియాకు భద్రతా సంఘం విజ్ఞప్తి

న్యూయార్క్, డిసెంబరు 23—పోర్చుగీస్ టిమోర్‌నుంచి తన సేనలన్నింటిని "సాధ్యమైనంత లేకుండా" ఉపసంహరించుకొనవలసిందిగా భద్రతా సంఘం ఏకగ్రీవంగా నిన్న ఇండోనీసియా ప్రభుత్వాన్ని కోరింది.

తూర్పు టిమోర్‌లో పరిస్థితి స్వయంగా పరిశీలించడానికి వెంటనే ఆ ప్రాంతానికి ప్రత్యేక ప్రతినిధిని పంపవలసిందిగా సమితి కార్యదర్శి కుర్ట్‌వాల్డ్‌హీమ్‌ను భద్రతా సంఘం అభ్యర్థించింది.

ఆ ప్రత్యేక ప్రతినిధి నివేదికను పరిగణనలోకి తీసుకొని భద్రతా సంఘానికి సాధ్యమైనంత త్వరలో నివేదిక సమర్పించవలసిందిగా కూడా వాల్డ్‌హీమ్‌ను భద్రతా సంఘం కోరింది.

టిమోర్ ప్రాంతం సమస్య శాంతి పరిష్కారానికి పూర్తిగా సహకరించవలసిందిగా దానిలో పాలుపంచుకున్న అన్ని పక్షాలను పోర్చుగల్, ఇండోనీసియా ఆ ప్రాంతంలోని వర్గాలను-భద్రతా సంఘం కోరింది.

అలీన దేశాలు సమర్పించి ప్రతిపాదించిన మసాయిదాను భద్రతా సంఘం ఆమోదించింది. తన బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించడంలో విఫలమైనందున పోర్చుగల్‌ను విమర్శిస్తూ, టిమోర్‌నుంచి తన సేనలను వెంటనే ఉపసంహరించుకొనవలసిందిగా ఇండోనీసియాకు విజ్ఞప్తి చేశారు.

భద్రతా సంఘం ఆమోదించిన తీర్మానం ఇండోనీసియాకు అనుకూలంగా వుంది. టిమోర్‌ను మరిత కార్యదర్శి తన ప్రతినిధిని ఎప్పుడు పంపాలో ఆ తీర్మానంలో పేర్కొనలేదు.

భద్రతాసంఘం ఆమోదించిన తీర్మానాన్ని సమితి కార్యదర్శి వెంటనే పరిశీలించవలసిందిగా కూడా తీర్మానంలో కోరారు.

సుదీర్ఘంగా అంతరంగిక సంప్రతింపులు జరిపిన తర్వాత భద్రతా సంఘం భారత కాలమానం ప్రకారం నేటి అర్ధరాత్రి 1-30 గంటలకు సమావేశమై ఈ తీర్మానంచేసింది.

ఈ తీర్మానాన్ని భద్రతాసంఘ సంఘాధ్యక్షుడు ఇజాన్ రిచర్డ్ (బ్రిటన్) ప్రతిపాదించారు.

లెబనాన్ పటణాలలో తిరిగి పోరాటం

సోమవారంనాడు 24 మంది మృతి

బీరూట్, డిసెంబరు 23— బీరూట్ లోను, దాని పరిసర పటణాలలోను క్రిస్టియన్లు, ముస్లింల ప్రయివేటు సేనలు పరస్పరం దాడిచేసుకున్నాయి. దీనిలో ఎనిమిది నెలలుగా జరుగుతున్న అంతర్యుద్ధం తిరిగి పెచ్చరిల్లిన ప్రారంభం కాగలదని అనుకొంటున్నారు.

నిన్న జరిగిన పోరాటంలో 37 మంది మరణించారని, 69 మంది గాయపడ్డారని పోలీసులు తెలియజేశారు.

మితవాద బృందానికి చెందిన సేనలు బీరూట్‌కు 29 కి.మీ. దూరంలో వున్న మరొక పట్టణం జాహ్లేపై శనివారం వున్న ముస్లిం ప్రాంతంపై హెలికాప్టర్, రాకెట్లతో దాడి చేశారు.

బీరూట్‌లో 56 కి.మీ. దూరంలో వున్న మరొక పట్టణం జాహ్లేపై క్రైస్తవులపై ముస్లింలు దాడి చేశారు.

ఎరియా ఖండన

దమాస్కస్, డిసెంబరు 23— లెబనాన్‌లో అంతర్యుద్ధంలో పలువురు విదేశ సైనికులు జోక్యం చేసుకొన్నట్లు వచ్చిన వార్తలను సిరియా వామపక్ష వర్గాల వారు ఖండించారు. ఆ వార్తలు కేవలం "కట్టు కథలు" అని వారు త్రోసిపుచ్చారు.

లెక్చరర్లు డిమాన్‌స్ట్రేటర్లకు ఎమ్. ఎస్‌సి. డిగ్రీ సౌకర్యం

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ అకడమిక్ కౌన్సిల్ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, డిసెంబరు 23— శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్ శ్రీ సచ్చిదానందమూర్తి అధ్యక్షతన ఈ నెల 20న సమావేశమై పలు తీర్మానాలను ఆమోదించినది.

తిరుపతిలోని యూనివర్సిటీ కాలేజీలో పనిచేస్తున్న లెక్చరర్లు, డిమాన్‌స్ట్రేటర్లు ఎమ్. ఎస్‌సి. డిగ్రీ తరగతులకు బోధించడానికి వీలుగా వారికి ఎమ్. ఎస్‌సి. డిగ్రీ సౌకర్యం కల్పించడానికి నిర్ణయించారు. ఆయా శాఖలలో ప్రాక్టికల్స్ చేయడానికి ఆయా విషయాలలో లెక్చరర్లకు హోదాలు కల్పించడానికి అనుమతిస్తారు. ఇటు ఈ అధ్యాపకులకు విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలలో మూడు సంవత్సరాల అనుభవం వుండాలి.

1977 సంవత్సరంలో జరిగే పరీక్షలు మంచి డిమాన్‌స్ట్రేటర్లకు ఈ సౌకర్యం కల్పిస్తారు. అయితే వారు కోరే పక్షంలో 1976 వేసవిసెలవులలోనే లేబరేటరీలో పనిచేయడానికి 1977లో మొదటి పరీక్ష ఇవ్వడానికి అనుమతిస్తారు. ఈ కోర్సులో సమాదుబీటుకొనే డిమాన్‌స్ట్రేటర్లు, తదితర పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులు వలెనే యూనివర్సిటీకి ఒక టరమ్ ఫీజు చెల్లించవలసి ఉంటుంది. యూనివర్సిటీ కాలేజీ రెగ్యులర్ విద్యార్థులతోపాటు మొదటి సంవత్సరం 1వ పార్టు, 2వ సంవత్సరం 2వ పార్టు పరీక్ష ఇవ్వవలసిఉంటుంది.

తమ తమ అంశాలలో 50 శాతం మార్కులు ఉన్న అధ్యాపకులు మాత్రమే ఈ కోర్సులకు అర్హులు.

లెబరేటరీ పని అవసరం లేని విషయాలలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి అనుబంధమైన జూనియర్ కాలేజీల అధ్యాపకులు కూడా పి. హెచ్. డి. డిగ్రీకి రిజిస్టర్ చేసికోవచ్చు.

"తిరుపతి శోభ" పత్రిక ఆవిష్కరణ

"తిరుపతి శోభ" అనే వార పత్రికను మొన్న ఇక్కడి ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తి ఆవిష్కరించారు.

ఇటువంటి చిన్న పత్రికలు స్థానిక సంఘటనల గురించి గ్రామీణ ప్రజలకు సమాచారాన్ని అందించగలవని ఆయన అన్నారు.

శ్రీ పురికంటి కృష్ణారెడ్డి స్వాగతం చెప్పారు. శ్రీ వరదాచారి అధ్యక్షత వహించారు.

అంగోలాలో రష్యా, అమెరికాల జోక్యం

చైనా ఉపప్రధాని ఆరోపణ

పెకింగ్, డిసెంబరు 23— అంగోలాలో అంతర్యుద్ధానికి సోవియట్ యూనియన్‌వే పూర్తి బాధ్యత అని చైనా ఉపప్రధాని లీ హ్సియన్-నియన్ ఆరోపించారు.

అధికారానికి వివాదాలలో తన ప్రత్యర్థి కన్నా తనిపిపారాదని భావనలో అమెరికా రంగంలో ప్రవేశించినదని. దక్షిణాఫ్రికా కూడా జోక్యం చేసుకొన్నదని ఆయన అన్నారు.

పోర్టో-ఫ్రెన్సిపి అధ్యక్షుడు మాస్కోలో తిరోస్తా గౌరవార్థం చైనా ప్రధాని ఏర్పాటు చేసిన విందులో సోవియట్ కాదని ఆరోపించారు.

"తూర్పు టిమోర్ నుంచి వెంటనే సేనల ఉపసంహరణ జరగాలి": ఇండోనీసియాకు భద్రతా సంఘం విజ్ఞప్తి

అమెరికాపై పాలస్తీనా విమోచన సంస్థ ఆరోపణ

బీరూట్, డిసెంబరు 23— మధ్యన్నాలో పెట్రోలు ఎగుమతిచేసే దేశాల మంత్రుల అపహరణ వెనుక అమెరికా, ఇజ్రాయిల్ కలవని పాలస్తీనా విమోచన సంస్థ ఆరోపించింది.

నలుగురు అపహరణ విమోచన ఎంపిక అప్రతిష్ట పాలుచేయడానికే జరిగిందని పాలస్తీనా విమోచనోద్యమ పత్రికలు సంస్థ రాజకీయ విభాగం ప్రధానాధికారి వదూక్ కడూమి ఆరోపించారు.

ఈజిప్టు మంత్రి వివరణ

కైరో, డిసెంబరు 23— ఒపెక్ సంస్థ ఆఫీసుపై జరిగినదాడి ఈ ఉపఖండపు దృష్టిలో పెట్టుకొని జరుగలేదని ఈజిప్టు విదేశాంగ మంత్రి పాహ్మీ నిన్న అన్నారు.

ఆస్ట్రియన్ మంత్రి పెఖరి

జెరుసలెం, డిసెంబరు 23— మూడు రోజులవాటు ఇక్కడకు వచ్చిన ఆస్ట్రియా విదేశాంగ మంత్రి రిచర్డ్ పెఖరి నిన్న ఇక్కడికు వచ్చారు.

అన్ని రకాల దౌర్జన్యకాండను అయన గర్హించారు.

రాష్ట్రంలో రోజుకు పది లక్షల కోడి గుడ్ల ఉత్పత్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 23 ఆంధ్రప్రదేశ్‌లో రోజుకు పది లక్షల కోడి గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. కోడి గుడ్లు ఉత్పత్తిలో రాష్ట్రం దేశంలో కల్లా ప్రథమ స్థానాన్ని పొందుతున్నట్లు రాష్ట్ర పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డి విన్న ఇక్కడి పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

కోళ్ళపెంపకం, విద్యుద్ధక్తి ధరలు పెరిగిపోయినవి అయిన పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం కోళ్ళ పరిశ్రమకు సహాయం అందించడానికి ముందుకు రాకపోతే, కోళ్ళ పెంపకందారులు సమ్మెలు ఎదుర్కొనవలసివస్తుందని అన్నారు.

కోళ్ళ పరిశ్రమకు విద్యుద్ధక్తిని వ్యవసాయానికి ఉపయోగించే విద్యుద్ధక్తి రేటు యూనిట్‌కు 22 పైసలు చొప్పున మాత్రమే వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు శ్రీ రెడ్డి చెప్పారు. కర్నాటక ప్రభుత్వం కోళ్ళ పరిశ్రమకు వ్యవసాయ విద్యుద్ధక్తి చార్జీలనే వసూలు చేస్తున్నది.

కోళ్ళమేత సంపిటీపైన, మార్కెటింగ్ సమస్యపైన తగిన అజమాయిషీ ప్రభుత్వానికి వుండాలని ఈ పరిశ్రమలో పర్యవేక్షణలేకపోవడం ఎక్కువ లాభాలు పొందుతుండగా, పరిశ్రమలో పనివారు నష్టపోతున్నారని శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు.

కోళ్ళపరిశ్రమను ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చేనిమిత్తం పౌల్ట్రీ ఫెడరేషన్ ఎన్నికలలో రాష్ట్రస్థాయి గోష్ఠులు నిర్వహించనున్నట్లు శ్రీ రెడ్డి వెల్లడించారు.

జనరల్ బెహూర్‌కు రాయబారి పదవి

న్యూఢిల్లీ, డిసెంబరు 23— సాయుధ దళాల మాజీ ప్రధాన సేనాని జనరల్ జి. జి. బెహూర్ డెన్మార్కులో భారత రాయబారిగా నియమితులయ్యారు. డెన్మార్కులో భారత రాయబారిగాఉన్న శ్రీమతి రామేశ్వరి మినన్ ఇటలీలో రాయబారిగా నియమితులయ్యారు.

ఇండియన్ రోడ్స్ కాంగ్రెసు వార్షిక మహాసభలు

హైదరాబాదు, డిసెంబరు 23— ఇండియన్ రోడ్సు కాంగ్రెస్ వార్షికసమావేశాలు వచ్చే నెల మూడవ తేదీనుంచి తొమ్మిదవ తేదీ వరకు ఇక్కడి అసెంబ్లీ ఈ సమావేశాలను ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రారంభిస్తారు

వైద్య ప్రవీణుల రాక

(సంతానము లేనివారికి చక్కని సదవకాశము) వీర్యకణములు లేనివారికి, సరళుల బలహీనత పర్యవసానములు లేనివారికి, శీఘ్రస్కలనము, మలబద్ధకము (వి. డి. ఆర్. యుర్.) మొలగు వేహ, వర్మ వ్యాధులలాంటి పురుషులకు, బుతుశూల, ఉకోరియా, అనేక రకముల గర్భాశయ లోపములచే సంతానము గలుగని స్త్రీలకు తగు చికిత్సకు కర్నూలులోని డా॥ బి. అంకమ్మరావు ఎ. ఆర్. ఎ. సి. పేరాలు చీరాల (పొట్టు), ప్రకాశం (జిల్లా), ఏ. ఏ. గారిచే ఉత్తమ వైద్యశాస్త్రం ఇవ్వబడును.

25-12-75 సత్తెనపల్లి-వెంకటేశ్వర భవన్ (టవరిక్లాక్ సెంటర్)
26-12-75 గుంటూరు- ఉడిపి శ్రీకృష్ణభవన్ (స్టేషన్ రోడ్డు)
27, 28-12-75 విజయవాడ-బ్రిందావన్ లాడ్జి, (టిసెంటరు రోడ్డు)
29, 30, 31-12-75 రాజమండ్రి-అపురా లాడ్జి(గోదావరి స్టేషనుదగ్గర)

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ యాజమాన్యము కలది)

రీజియనల్ ఆఫీసు : : విజయవాడ.

క్లియరింగ్ ఏజెంట్లు

NSC

రైతుద్వారా కార్పొరేషనకు వచ్చే కనసైన్‌మెంట్స్ — క్లియరింగ్ మరియు హాండ్లింగ్ పని తీసుకొనేందుకుగాను క్లియరింగ్ ఏజెంట్లకొరకు పిలువబడిన టెండర్లు నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్, (భారత ప్రభుత్వము యాజమాన్యముకలది) రీజినల్ ఆఫీసు, విజయవాడ వారికి కోరబడుచున్నవి.

టెండర్ ఒకటికి రెట్టు తెలియపరచుచూ సీలువేసిన టెండర్లు (టెండరు కవరుపై "క్లియరింగ్ ఏజెంట్లు కొరకు టెండర్లు" అని వ్రాయాలి) రీజినల్ మేనేజరు, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్, ప్రకాశంపాయి, రామపరప్పాడు పి. ఓ విజయవాడ వారికి 29-12-75 తేదీ మధ్యాహ్నం గం. 12.00ల లోపు అందునట్లు పంపాలి. అదేరోజు మధ్యాహ్నం గం. 3.00 లకు టెండర్లు తెరవబడును. క్లియరింగ్ & హాండ్లింగ్ ఏజెంట్లు విధి పత్రములకు సంబంధించి వివరణలు మరియు వివరములు ఆఫీసునందు. ఆఫీసు ఏవిచేయుట ఏ రోజునైనా ఉ॥ గం. 10.00 సా॥ గం. 5.00ల మధ్య పొందవచ్చును.

డా॥ కె. ఎస్ ఆర్. కె. శంకరరావు
రీజినల్ మేనేజరు,
నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్,
విజయవాడ.

ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక చదవండి

చిట్ టెండరు నోటీసు

నెం. 16106/74-75 తే. 19-12-75

"ఖుందేరు- తోడ్లపల్లూరు - వీరంకి లాటు" పాల రూటులో పాలను రవాణా చేయుటకు వీలు చేయబడిన టెండరు లారీ యజమానుల నుండి కొరబడుచున్నవి. రూటు పొడు దూరము సుమారు 156 కి.మీ. (రోజుకు). టెండరు షెడ్యూలు కావలసినవారు రూ॥ 10-40 పైసలు కట్టి రీజినల్ మేనేజరు మిల్క్ ఫెడరేషన్ ప్యాకరీ విజయవాడ" వారి కార్యాలయములో ఆఫీసు పని చేయు వేళలలో 19-1-76 తేదీ వరకు పొందవచ్చును. సీలు చేయబడిన టెండర్లు 20-1-76 తేదీ మధ్యాహ్నం 3-00 గంటల వరకు తీసికొనబడి అదేరోజు 4-00 గంటలకు హాజరైన టెండరర్లు/వారి ప్రతినిధుల సమక్షంలో తెరవబడును. ఎట్టి కారణములు తెలుపకనే టెండర్లు రద్దు చేయు అధికారము రీజినల్ మేనేజరు కలిగియున్నారు

రీజినల్ మేజినేజరు

టెండరు నోటీసు

ఆర్. సి. నెం. 19830/75
తే. 19-12-75

కేటు- ఆహార పదార్థములు లారీల ద్వారా ఒక సంవత్సర కాలము సుమారు పట్టణ సైప్లేస్టేషను నుండి జిల్లా పరిషత్ గోదాములకు, జిల్లా పరిషత్ గోదాము నుండి 17 పంచాయతీ సమితులకు 1976—1977 వ సంవత్సరములో సరఫరా చేయుటకు సీలువేయబడిన టెండర్లు కృష్ణాజిల్లా పరిషత్ ఉపకార్యదర్శి (విద్య) గారిచే తే. 5-1-76 పొయు. త్రిమి 2-00 గంటలవరకు రిజిస్టరు పోస్టు ద్వారాగాని, స్వయముగాగాని అందచేయవలయును. కనీసవత్తగా రు 500/-లకు (అక్షరాలా ఐదువందల రూపాయలు) మాత్రము జిల్లా పరిషత్ ఉపకార్యదర్శి (విద్య) గారి పేర బ్యాంకుడ్రాఫ్టు జతపరచవలెను. ఇతర వివరములు షెడ్యూలులో జతపరచబడును.

2-1-76 పరియు 3-1-76 తేదీలలో కార్యాలయపు పనివేళలలో రు. 5-15 లు జెల్లించిన వారికి టెండరు షెడ్యూలు ఇవ్వబడును.

(సం) కొ. కనకం
ఉపకార్యదర్శి (విద్య)
కృష్ణాజిల్లా పరిషత్ కార్యాలయం,
చిలకలపూడి. తే. 19-12-1975.

వర్గీకృత ప్రకటనలు

ఏజెంట్లు కావలెను

బోర్డులు మరియు బడ్జీలు కొరకు నమ్మకమైన, అనుభవముగల ఏజెంట్లు కావలెను. ఎల్.బి సి ఏజెంట్లు దరఖాస్తు చేయవచ్చును వ్రాయండి

ASHOKA TEXTILES,
Bhavani 638301.

ఏజెంట్లు కావలెను

మా ఆర్డ్ నిల్కా క్రికెటు బాల్సు, వెలుపటి రంగులలో పి బెడ్‌షీట్లు, టవల్స్ మరియు వీరలను అమ్ముటకు పై ఏజెంట్లు కావలెను వ్రాయండి

The Rajkamal Textiles,
Bhavani P.O;
via, Erode

ఆయిల్ ఇంజను అమ్మకం

పటిలి పర్కింగ్ కండిషనులో గల 40 కి.వా. B.H.P. ఇంజిన్ తయారు Rabey ఆయిల్ ఇంజను అమ్మకమగును. కావలసినవారు వెంటనే వ్రాయండి.

ఇట.
శ్రీరామచంద్ర రైస్ మిల్లు,
పెదపదంలోడ్డు పాలకొల్లు-534260

చీడలేకాదు సస్యరక్షక మందులు కూడా సక్రమముగా ఉపయోగించనిచో మీ పొగాకు పంటను నాశనం చేస్తాయి.

మన పొగాకును దిగుమతి చేసుకొంటున్న అనేక దేశాలకు సస్యరక్షక మందుల అవశేషాలు కలిగిఉండే ప్రమాణం పట్టుగా తెలుసు. ఈ కారణంగా మారు దిగుమతి చేసుకొంటున్న పొగాకును అవశేషాలై పరీక్షిస్తున్నారు. అందువలన ఆమోదించిన సస్యరక్షక మందులను సరియైన గాఢత మోతాదులలో అవసరము కలిగినప్పుడు మాత్రమే ఉపయోగించి వీలైనంత తక్కువ అవశేషాలు కలిగి పొగాకును ఉత్పత్తి చేయుటయే మనకు శ్రేయస్కరము.



కొద్ది సస్యరక్షక మందులు మాత్రమే పొగాకుపై ఉపయోగించవచ్చును. ఈ కొద్ది మందుల విషయంలో కూడా హెచ్చు అవశేషాలను సమ్మతించరు. క్లోరినేటెడ్ హైడ్రోకార్బనుకు సంబంధించిన సస్యరక్షక మందులు పొగాకుపై వాడుటకు ఆమోదింపబడ లేదు. సస్యరక్షక మందులు ఆకులపై పొడి రూపములో ఉపయోగించినదో (ఆమోదించినవి కూడా) ఈ ఆకు పొగాగోలుకు పనికిరాదని త్రిప్పి వేయటానికి దారితీయవచ్చు.

పంటపై వాడిన సస్యరక్షక మందుల కారణంగానే కాకుండా గాలి ద్వారా ఎగిరివచ్చి మీ పొలంలో పడుటవలన, ప్రక్క పొలములలో నిర్లక్ష్యముగా మందు పిచికారి చేయుట/పొడి రూపములో చల్లుటవలన కూడా మీ పొగాకులో సస్యరక్షక మందుల అవశేషాలు హెచ్చు అవుతాయి. అంతేకాకుండా హెచ్చు మోతాదులో అతి నిరోధకమైన సస్యరక్షక మందులు ఉపయోగించిన పొలములో పొగాకు పండించినప్పుడు కూడా ఆమోదింపబడని హెచ్చు అవశేషాలు కలిగిన పొగాకు దిగుబడి అయ్యే అవకాశం ఉంది.

హెచ్చరిక: పైనుదహరించిన సస్యరక్షక మందులలో సూచించని ఏ మందు గురించైనా వివరములు కావలసినవారు రాజమండ్రిలో కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ వారినిగాని, ఐ.ఎల్.టి.డి. పరిశోధనా శాఖా సిబ్బందినిగాని సంప్రదించండి.

ఈ క్రింది సూత్రములను పాటించినచో పొగాకు పంటలోని సస్యరక్షక మందుల అవశేషములను తక్కువ స్థాయిలో నుంచవచ్చును.

1. చీడలు, తెగుళ్ళను నివారించే అన్ని కృషి పద్ధతులను అమలు జరపండి. వీటిలో నారు తీత అయిన వెంటనే నారు మళ్ళను తీసి వేయుట, పొగాకు పంట అయిన తర్వాత ఎండిన కాడలను సక్రమముగా నాశనము చేయుట, పంట మార్పిడి, చేనులో పొలము దున్నుట, ఆరోగ్యమైన, బలమైన నారును ఉపయోగించుట, చీడలు, తెగుళ్ళు సోకిన మొక్కలను పొలము నుండి పెరికి నాశనము చేయుట, తలబోట్టి కెడ్డ తీయుట మొదలైనవి అవలంబించి. చీడలు, తెగుళ్ళవలన కలుగు నష్టాన్ని తగ్గించవచ్చు.
2. చీడ బాగా స్వల్పంగా కనిపించినప్పుడు, అది హెచ్చుగా వ్యాప్తి చెందనప్పుడు, తొందర పడి పొలమంతా సస్యరక్షక మందులనుపయోగించవద్దు. ఉదాహరణకు లద్దె పురుగును చేతితో ఏరి నాశనము చేయవచ్చు.

3. పేనుబంక పొలములో కనిపించినచో చీడ సోకిన మొక్కలకు మాత్రమే మందు చల్లవలెను. పూర్తిగా నిర్మూలనకు సాధ్యము కాదని గమనించి నప్పుడు మాత్రమే పొలమంతా మందును వాడండి.



4. హెచ్చు మోతాదులో సస్యరక్షక మందులు ఉపయోగించే ప్రతి, మిరప చేనులు పొగ తోటకు, ప్రక్కనుంచే వాటిపై నుపయోగించే మందులు మీ పంటపై పడకుండా నుండుటకు తగు జాగ్రత్తలను తీసుకొనవలెను.
5. ఎక్కువ కాలము నాశనము కాని సస్యరక్షక మందులను హెచ్చు మోతాదులలో ఉపయోగించిన పొలములలో పొగాకును సేద్యము చేయవద్దు.
6. సస్యరక్షక మందులను సరిసమానముగా పిచికారి చేయుటకు మీ స్ప్రేయర్‌ను బాగుచేసి ఉంచుకోండి.
7. పిఫారన్ చేసిన కన్న గాఢముగా కాని, హెచ్చు మోతాదులో గాని అనవసరముగా ఉపయోగించవద్దు.
8. ఏదైనా ఒక తెగులు అరికట్టుటకు ఒకే సస్యరక్షక మందు అనేక పర్యాయములు వుపయోగించ వలసి వచ్చినపుడు, ఉపయోగించే యీ సస్య రక్షక మందు యొక్క అవశేషాలు పరిమితిని మించకుండా యుండుటకు, అదే తెగులును అరికట్టుటకు సిఫారసు చేయబడిన ఇతర సస్యరక్షక మందులతో ప్రతి పర్యాయము మార్పు చేయుచూ ఉపయోగించుట మంచిది.
9. పిచికారి చేయుటకు ముందు ఈ మందు కలిపిన ద్రవమును పూర్తిగా కలపండి. పిచికారి చేయునప్పుడు కూడా మధ్య మధ్య కలపడం మంచిది.
10. బలమైన గాలులు వీచుచున్నపుడు మందును పిచికారి చేయవద్దు.
11. మొక్కలోనికి పోయి పనిచేయు క్రిమి సంహారక మందులు (సిస్టమిక్) ఉపయోగించినపుడు మొక్క పైభాగములోని కొద్ది ఆకులకు మాత్రమే పిచికారి చేయవలెను.
12. ఆకు తీతకు, ఆఖరి సారి మందు వాడకానికి సుమారు పక్షం రోజులు ఖాళీ ఉండేట్టు చూడవలెను.

పొడి రూపములోనున్న సస్యరక్షక మందులను పొగాకుపై ఉపయోగించరాదు.

క్రిమి సంహారక మందులన్నియు విష పూరితము లైనవి. క్రమక ఉత్పత్తిదారుల సలహాలను తగు జాగ్రత్తగా అనుసరించవలెను.

హెచ్చు కాలము తమ శక్తిని కోల్పోనటువంటి డి. డి. టి., టి. డి. జి., బి. హెచ్. సి., టోక్సాఫెన్, ఆల్డ్రిన్, డై ఎల్డ్రిన్, ఎండ్రిన్ మొదలైన క్లోరినేటెడ్ హైడ్రోకార్బన్ తెగకు చెందిన సస్యరక్షక మందుల అవశేషాలుగల పొగాకు అమ్ముటకు సౌకర్యముకాదని గుర్తుంచుకోండి.

పూర్తి సమాచారం కోసం ఐఎల్.టి.డి. వారి విస్తరణ శాఖలో గాని, రాష్ట్ర వ్యవసాయ శాఖలో గాని సంప్రదించండి.

పొగాకు పండించే రైతుల సౌకర్యం కోసం

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్

ఎంపికచేసిన మందులు

ఐ.ఎల్.టి.డి. పొగాకు అభివృద్ధి వ్యవసాయ పద్ధతులకు మూలాధారము

పొగాకు పంటపై ఉపయోగించుటకు ఆమోదింపబడిన మందులకంగా జాబితాలో అత్యధికమయ్యే సస్యరక్షక మందులను తీ క్రింద పదహారిస్తున్నాము

ఆమోదించిన సస్యరక్షక మందులు	గాఢత	మోతాదు	నిర్మూలింపవలసే చీడలు, తెగుళ్ళు
ఎండోసల్ఫాన్ (కయాదాన్ 35 ఇసి.)	20 లీటర్ల నీళ్ళలో 30 మిల్లి లీటర్లు 15.20 లీటర్లు, నాలు సమయములో పోసే నీటిలో 5 మిల్లి లీటర్లు	హెక్టారుకు మెయ్యి లీటర్ల మందు కలిపిన ద్రవము	1. లద్దె పురుగు, కాయతొలుచు పురుగు, కాయ తొలుచు పురుగు, పేల పెంక పురుగు 2. పెంక పురుగులు
కార్బరిల్ (సెవిన్ 50% డబ్ల్యు.పి.)	20 లీటర్ల నీళ్ళలో 50 గ్రాములు	హెక్టారుకు మెయ్యి లీటర్ల మందు కలిపిన ద్రవము	1. లద్దె పురుగు, కాయతొలుచు పురుగు, కాయ తొలుచు పురుగు.
మోనోక్రోటోఫాస్ (సిస్టమిక్) (నువాక్రాన్)	1 మి.లి. 1 లీటరు నీళ్ళలో	హెక్టారుకు మెయ్యి లీటర్ల మందు కలిపిన ద్రవము	లద్దె పురుగు, కాయతొలుచు పురుగు, పేనుబంక, పొలము పురుగు
తయోమీటాన్ (సిస్టమిక్) (ఎసాడిన్ 25% ఇసి.)	ఒక లీటరు నీటిలో ఒక మిల్లిలీటరు	హెక్టారుకు 500 లీటర్లు	1. పేనుబంక
పోస్ఫామిడాన్ (సిస్టమిక్) (డైమెక్రాన్ 100% ఇసి.)	125 లీటర్ల నీటిలో 30 మిల్లిలీటర్లు	"	"
డెమిటాన్-ఎ-మిథైల్ మల్టాక్సిక్ (సిస్టమిక్) (మెటాసిస్టాక్స్ 25% ఇసి.)	ఒక లీటరు నీటిలో ఒక మిల్లి లీటరు	"	1. తెల్లదోమ (ముడత తెగులు వ్యాపింపజేసే కీటకం), పేనుబంక
డైమిథోయేట్ (సిస్టమిక్) (రోగార్—30% ఇసి.)	60 లీటర్ల నీటిలో 30 మిల్లి లీటర్లు	"	1. పేనుబంక
వృక్ష సంబంధమైన (జీవ సంబంధిత మందులు: కాసుగు పెంక	మొక్కకు 5 గ్రాములు పొట్టన ఇమక కలిపి చేయండి	ఎకరానికి 30 కిలోగ్రాములు	1. నేల పెంక పురుగు, పెంక పురుగు

విపణివీథి

వెండి, బంగారం ధరలు

బొంబాయి, డిసెంబరు 23—

బంగారం స్టాండర్డ్	587-50
వెండి (.999)	1,178-00
(.916)	1,170-00

మద్రాసు, డిసెంబరు 23—

బంగారంస్టాండర్డు పదిగ్రాములు	553-00
వెండి కిలో	1,185-00
పదిగ్రాములు	11-95

చక్కెర

మద్రాసు, డిసెంబరు 23—

బండ కిలోం ఎస్టా	412-00
	414-00

ధాన్యం

విజయవాడ, డిసెంబరు 23—

మసూరి కొత్తది	92-00
అక్కుళ్ళు కొత్తది	82-00
బియ్యం మసూరి	185-00
అక్కుళ్ళు పాతది	155-00

గుడివాడ, డిసెంబరు 23—

మసూరి ధాన్యం	90-00
అక్కుళ్ళు	82-00

అపరాలు

మినుములు క్వింటాల్	185-00
పెసలు	190-00
పెసలు	138-00
కందులు	140-00
ధనియాలు	570-00

బెల్లం

అనకాపల్లిలో ఒకటవరకం	150-50
మూడవ రకం	130-50

నూనె

పెరుసెనగ నూనె	585-00

కోవలంలో నూరుగదులతో నిర్మించిన పైవస్టార్ హోటల్ వచ్చేవారం నుంచి పనిచేయగలదని కేరళ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ కె. పి. కె. మీనన్ 21వ తేదీన కొచ్చిన్‌లో చెప్పారు.

వైద్య నిపుణుల రాక!

చర్మ వ్యాధులు, ఆస్తమా, ఒళ్ళు బలహీనత నిపుణులు.

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఆర్. ఎం. పి. (ఇండి) ఎస్. ఎం. పి.) క్రింది కేంద్రములకు ప్రతినెల వస్తున్నారు. కామర, బొల్లి, తెల్లమచ్చలు, మేహమచ్చలు, నవాచేహం, ఆస్తమా, దగ్గు, రొమ్ము పడిశం, బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

కన్‌సల్టింగ్‌ఫీజు రు. 5/— స్వయంగా కలుసుకోలేనివారు వి. పి. పి. ద్వారా మందులు పొందవచ్చును.

సంప్రదించు వేళలు : ఉ॥ 8-00 నుండి 12-00, సా॥ 2-00 నుండి 4-00వరకు

ప్రతి నెల
24 గుంటూరు—ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
25 నెల్లూరు—శ్రీ కోమల లాడ్జి, బె. జి. పేట.
26 తిరుపతి—హోటల్ భీమాస్, రెల్వే స్టేషన్ దగ్గర.
27 మద్రాస్—ఉడ్‌లాండ్స్ హోటల్, రాయపేట.

KARTHIKEYA VAIDYASALAI, PALANI-624601, Tamilnadu.

సిల్వర్ ప్రిన్స్

చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనే బ్లేడ్...
నున్నని శుభ్రమైన క్షౌరాలను
సమకూర్చే బ్లేడ్

సిల్వర్ ప్రిన్స్
క్షౌరం చేసుకొన్న ప్రతివారి ఆనందానుభూతినిచ్చేందుకు

పండుగ సదుపాయం!
30 పై. తగ్గింపు

సిల్వర్ ప్రిన్స్ రెండు ప్యాక్‌లను కొన్నప్పుడు

ఈ కూపన్ విలువ 30 పైసలు. మీరు సిల్వర్ ప్రిన్స్ స్టెయిన్‌లెస్ బ్లేడ్ 2 ప్యాక్‌లను కొన్నప్పుడు, మీ డీలర్ మీనుండి వాటి మామూలు ధర కన్న 30 పై. తక్కువ తీసుకొంటాడు. స్టూడెంట్సు కూపనుల మాత్రమే చెలుతాయి

డీలర్‌గారికి ఓ మాట,
దయచేసి ఈ కూపన్‌ను అందుకొని సిల్వర్ ప్రిన్స్ 2 ప్యాకెట్లను వాటి ధరలో 30 పై. తగ్గింపు అమ్మండి. మా అనుమతి పొందిన డీలర్ ఈ కూపన్‌ల మొత్తాన్ని దానికింద మీరడే ఇతర కన్సర్నుల కలిపి మేనేజరికి చెప్పిస్తారు.
మార్కెటింగ్ మేనేజర్,
మల్‌హోత్రా ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్

ఈ సదుపాయం 31-1-1976 వరకే అమలులో ఉంటుంది.

30పై. విలువగల సిల్వర్ ప్రిన్స్ కూపన్.

* బ్లేడ్ యొక్క గరిష్ట ధర 24 పై—పన్నులు మరియు డ్యూటీలు మినహాయింపు. Grant.7 TL

కర్ణాటక మొదటి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లకు 159 పరుగులు

విశాఖలో జరుగుతున్న రంజీట్రోఫీ పోటీలో రెండవరోజులంచ్‌స్కోరు: ఆంధ్ర 231కి ఆలౌట్

విశాఖపట్టణం, డిసెంబరు 23—ఆంధ్ర, కర్ణాటకల మధ్య ఇక్కడ జరుగుతున్న రంజీట్రోఫీ పోటీలో రెండవరోజు లంచ్ విరామ సమయానికి కర్ణాటకజట్టు నాలుగు వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. సుధాకరరావు 16, రమేష్ నున్న పరుగులతోను బ్యాట్ చేస్తున్నారు.

సంజయ్‌దేశాయ్ 74, విశ్వనాథ్ 39 పరుగులకు ఔటయ్యారు.

ఆంధ్ర 231కి ఆలౌట్

విశాఖపట్టణం, డిసెంబరు 23—ఆంధ్ర—కర్ణాటక జట్లమధ్య విన్న ఇక్కడ ప్రారంభమైన రంజీట్రోఫీ పోటీ మొదటిరోజు ఆట ముగిసేసరికి కర్ణాటక జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 41 పరుగులు చేసింది.

సంజయ దేశాయ్ 16, విశ్వనాథ్ ఏడు పరుగులతో బ్యాట్ చేస్తున్నారు.

అంతకుముందు ఆంధ్ర జట్టు తేనేటి విరామ సమయం తరువాత 25 నిముషాలకు 231 పరుగుల స్కోరుతో అవుట్ అయింది.

ఆంధ్రజట్టు కెప్టెన్ ఆర్. వి. వి. వి. ప్రసాద్ టాస్ గెల్చి బ్యాటింగ్ ప్రారంభించారు.

శ్రీధర్, వి. రామ్ ప్రసాద్ ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా ఇన్నింగ్స్‌ప్రారంభించారు కర్ణాటక జట్లతో జయప్రకాశ్ రోజర్ బిన్నీ బౌలింగ్ ప్రారంభించారు. బిన్నీ బౌలింగ్ శ్రీధర్ కొట్టిన బంతిని సుధాకరరావు క్యాచ్ పట్టి వేయడంతో ఆటలో ఉత్తేజకరమైన లక్షణాలు లేనట్లు కన్పించింది. తరువాత శ్రీధర్ బిన్నీ బంతిని కొట్టి నాల్గు పరుగులు తీసుకొన్నారు.

అయితే బ్రిజేష్ పటేల్ బౌండరీలైన్ దగ్గరనుంచి బంతిని బలంగా విసరివేయడంలో అది ఓవరు త్రోకావడంవల్ల మరొక పరుగు వచ్చింది.

లంచ్ వరకు ఆట నత్తనడక నడచింది స్కోరు 16 పరుగులవద్ద వుండగా మొదటి వికెట్ రామ్‌ప్రసాద్ అవుటయ్యాడు.

బ్యాట్స్‌మన్‌కు చికాకు కల్పించే విధంగా కర్ణాటక కెప్టెను ప్రసన్న తరచుగా బౌలర్లను మార్చారు. రెండవ వికెట్ శ్రీధర్. 19 పరుగుల స్కోరుచేసి అవుటయ్యాడు.

లంచ్ తరువాత ఆంధ్ర బ్యాట్స్‌మన్ మంచి వేగంతో ఆడారు. రవికుమార్, చంద్రశేఖరరావుల మధ్య పార్టనర్‌షిప్ ఆటలో బాగా ఉత్తేజకరంగావుంది లంచ్ వేళకు 5 వికెట్ల నష్టానికి 87 పరుగులతో వున్న స్కోరును వారిరువురు కలసి 178 వరకు తీసుకొని వెళ్ళారు.

ఈ పార్టనర్‌షిప్‌ను ఛేదించడానికి చంద్రశేఖర్, ప్రసన్న ఎంతో ప్రయత్నించారు. చివరకు రవికుమార్‌ను చంద్రశేఖర్ పట్ స్టంప్‌లో అవుట్ చేశాడు రవికుమార్ 59 పరుగులకు అవుటయ్యాడు.

మొత్తం మీద ఆంధ్రజట్టు 67 నిముషాలలో 150 పరుగులు చేసింది.

ఆంధ్ర జట్టు కెప్టెన్ ప్రసాద్ చంద్రశేఖర్ బౌలింగ్‌లో అవుటయ్యారు

ప్రసన్న బౌలింగ్‌లో చంద్రశేఖర్‌పై కొట్టిన బంతిని బిసీపేష్ పటేల్ స్టంప్ చేశాడు చంద్రశేఖరరావు 75 పరుగులు చేశారు.

చంద్రశేఖరరావు 75 పరుగులు చేయడానికి 188 నిమిషాలు పట్టింది. చంద్రశేఖరరావు తరువాత హెచ్. రామ్‌ప్రసాద్ చంద్రశేఖర్ బౌలింగ్‌లో అవుటయ్యారు. ఆరు పరుగులు మాత్రమే చేశారు.

లేనీటి విరామ సమయానికి ఆంధ్రజట్టు 7 వికెట్ల నష్టానికి 216 పరుగులుచేసింది.

ఆట ఇక 40 నిమిషాలకు ఆయిపోతుందని ఆంధ్ర జట్టులోని పాటదు 16 పరుగులతో రనౌట్‌అవుట్ అయ్యాడు. వర్మ 16 పరుగులతో నాటౌట్‌గా మిగిలాడు.

కర్ణాటక జట్టు ఇన్నింగ్స్ ప్రారంభించింది. హెచ్. రామ్‌ప్రసాద్, చంద్రశేఖరరావు బౌలింగ్ ప్రారంభించారు.

రొజర్ బిన్నీ 12 పరుగులకు చంద్రశేఖరరావు చేతిలో అవుటయ్యాడు. ఆంధ్ర జట్టు మొత్తంమీద 18 ఓవర్లు వేసింది.

మద్రాసులో రంజీట్రోఫీ పోటీ డ్రాగా ముగింపు

హైదరాబాద్ జట్టు అయిదు పాయింట్ల కైవసం

మద్రాసు, డిసెంబరు 23—హైదరాబాద్, తమిళనాడు మధ్య మూడు రోజుల పాటు ఇక్కడ జరిగిన దక్షిణ మండలం రంజీట్రోఫీ పోటీలు విన్నటితో డ్రాగా ముగిసినాయి.

మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యతవల్ల హైదరాబాద్ జట్టుకు అయిదు పాయింట్లు లభించాయి. మొత్తం 22 పాయింట్లు వచ్చాయి

తమిళనాడు జట్టులోని మైకేల్ దాల్మియా చేసిన 78 పరుగులు, ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ కృష్ణస్వామి చేసిన 70 పరుగులు తమిళనాడు జట్టు ఆటను డ్రాచేయడానికి ఎంతగానో దోహదం చేసింది.

తమిళనాడు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 207 పరుగులకు ఆలౌట్ అయి 215 పరుగుల లోటాతో ఫాలో ఆన్ అయింది.

ఆట ముగిసే సరికి తమిళనాడు వాళ్లు వికెట్ నష్టానికి 219 పరుగులు చేసింది.

కడపటి స్కోరు హైదరాబాద్ 422 తమిళనాడు 207. నాల్గు వికెట్లకు 219.

విదేశీ పర్యటన చేసే భారత క్రికెట్ జట్టులో సుధాకరరావుకు స్థానం

17 మంది పేర్లు ప్రకటన

బొంబాయి, డిసెంబరు 23—వచ్చే సంవత్సరం ఆస్ట్రేలియా వెస్టిండీస్‌లో పర్యటించే భారత క్రికెట్ జట్టులోని క్రీడాకారుల పేర్లను క్రికెట్ కంట్రోల్ బోర్డు నిన్న ప్రకటించింది.

బేడీ (కెప్టెన్), గవాస్కర్ (వైస్ కెప్టెన్) వెంకటరాఘవన్, విశ్వనాథ్, చంద్రశేఖర్, ప్రసన్న, బ్రిజేష్ పటేల్, కీర్మాని సుధాకరరావు సోల్కార్, వెంగాసర్కార్, మదన్‌లాల్, సురేంద్ర అమరనాథ్, మొహిందర్ అమరనాథ్, అంశుమాన్ గైక్వాడ్, పార్థసారథి శర్మ, కృష్ణమూర్తి.

ఈ జట్టులో సుధాకరరావుకు స్థానం కల్పించడం, గవాస్కర్‌తో ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా పార్థసారథి శర్మను విర్ణయించడం ఆశ్చర్యకరమని నిపుణులు భావిస్తున్నారు.

క్రికెట్ పన్నిహితవర్గాలు వెంకటరాఘవన్‌ను వైస్ కెప్టెనుగా నిర్ణయించడం రవి అనుకొన్నారు.

ఎన్నిక చేసిన జట్టులో ముగ్గురు ఆల్‌రౌండరు వున్నారు. వీరంతా మీడియం పేస్ బౌలింగ్ చేస్తారు. అందరు అధారపడతగిన బ్యాట్స్‌మెన్.

ఆశోక్ మన్‌కడ్, పర్సా, గోపాల్ బోస్, కర్సను మూర్తిలను వదిలివేసినందుకు పలువురు విస్మయం ప్రకటించారు.

సెలక్షన్ కమిటి రెండున్నర గంటల పాటు చర్చలుజరిపి జట్టునుఎన్నికయించింది

గోపాల్ (వైస్ కెప్టెన్), రాజ్‌సింగ్, వంకట్‌రాయ్, ఎబ్రహామ్, మైకేల్ హెర్బర్టు లకు కెప్టెన్ బేడీ, మేనేజర్ ఉడుగరి జట్టు ఎన్నికలో తోడ్పడ్డారు.

కబాడీ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఆంధ్రజట్లు టాటానగర్‌కు పయనం

విజయవాడ, డిసెంబరు 23—ఈనెల 24వ తేదీనుంచి 28వ తేదీ వరకు టాటానగరులో జరిగే జాతీయ కబాడీ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఆంధ్రరాష్ట్ర కబాడీ అసోసియేషన్ మూడు కబాడీ క్రీడాకారుల జట్లను పంపుతున్నట్లు సంఘ కార్యదర్శి శ్రీ జి. ప్రభాకరరావు ప్రకటనలో తెలిపారు.

డ్రగ్ లైసెన్సుల రిన్యూవల్

మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 23—నుందుల ఉత్పత్తి అమ్మకాలకోసం జారీ చేసిన ఈ నెల 30తో రద్దయ్యే లైసెన్సులను "రిన్యూవల్" చేయించుకోవడం కోసం 31వ తేదీలోగా దరఖాస్తు చేయాలని డ్రగ్ కంట్రోలర్, మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు ఒక ప్రకటనలో తెలిపారు

31వ తేదీలోగా రిన్యూవల్‌కు దరఖాస్తు చేయలేనివారు అ తర్వాత ప్రతి నెలవిస్తీర్ణత పెనాల్టీలో రిన్యూవల్ చేయించుకొనవలసి వుంటుంది. లేని పక్షంలో వారిది ప్రి నిర్యూవల్ చేయడం జరుగుతుంది.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao Resident Editor: Nandury Ramamohana Rao.

ఆకాశవాణి

గురువారం, డిసెంబరు 25

విజయవాడ

ఉ॥ 8.30 గుంటూపల్లి విఠల్ దాస్: నాదస్వరం. మ॥ 11.45 చిత్రతరంగిణి. 12.05 మధురై మణి అయ్యర్: గానం. 12.40 క్రిస్టమస్ పండర్భంగా బి. మోసెస్ ప్రభాకర్ సమర్పించు కదంబ కార్యక్రమం. 2.10 గుంటూపల్లి విఠల్ దాస్: నాదస్వరం. 6.30 రాజారాజు—నాటిక 2వ భాగం. సమర్పణ: బ్రదర్ యూత్ కన్వెన్షన్—అరీపీటు. సా॥ 7.15 సూక్ష్మ పోటీకి సంధ్యాలు 4వ పాఠం నిర్వహణ: డాక్టరు టి. వి. సుబ్బారావు. 8.00 దూత వాక్యం—నాటిక. రచన: డాక్టరు వి. వి. ఎల్. నరసింహారావు. 8.15 విశ్వయానం—వాద్య గోష్ఠితో. గాయక బృందంతో సమర్పించు సంగీత రచన. కూర్పు. సమర్పణ: రజని. నిర్వహణ: ఓలేటి. 8.35 క్రిస్టమస్ గీతాలు.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 6.40 సుభాషితాలు: కుటుంబ రావు. మ॥ 12.05 రాజలక్ష్మి నరసింహన్: గానం. 1.00 చిత్రసీమ. 1.30 నేడు నాటిన విత్తు—రేపు ఇచ్చును ఫలము: రూపకం సమర్పణ: కృష్ణ మురారి ఎస్. రావు. సా॥ 6.30 సత్యం శివం—ధర్మం చెర: సీరియల్ నాటిక. 7.15 హెచ్చు పంటలు పొందాలంటే రైతు శిక్షణ అవసరమే: పరిచయం.

హైదరాబాద్ — బి

ఉ॥ 7.05 ఎస్. రమాదేవి: గానం. 9.00 గుల్జార్ ముసాఫా ఖాన్: బ్యాల్. హీరాదేవి మిశ్రా: భక్తి. మ॥ 2.30 ఫ్రీడమ్ జోషి: గానం. 2.50 సుగమ సంగీత్: విద్యానాథ్ సేఠ్, ఎస్. డి. బతీష్. శాంతి మాథుర్. సా॥ 6.10 ఎస్. ఆర్. మజీ. జి. విజయబాల: గానం. 7.05 పల్లెపట్టు: చేగూడు యువజన మండలిసభ్యుల సమర్పణ. 8.35 సుగమ సంగీత్: అశాలోన్లే, సుధా మల్హోత్రా. 9.00 రామ్ నారాయణ్: సారంగి.

విశాఖపట్టణము

ఉ॥ 7.30 బి. ఎ. రామన్. వి. వి. లక్ష్మణన్. గానం. మ॥ 12.05 మధు మంజరి.

కడప

ఉ॥ 6.40 సుభాషితాలు: వాల్మన్ జర్మయ్య. 7.45 ఎళవి విజయలక్ష్మి—భూలమంగళం సోదరీమణులు: గానం. 8.20 డి. ఎళుపతి: గానం. సా॥ 7.15 చిని. నిమ్మ లోటల్లో ఎదుపులు—పవ్వ రక్షిణ: చర్చ. పాల్గొనువారు: ఆర్. నరసింహారావు పులిచెందుల కర్షకుడు, ప్రొద్దుటూరు కర్షకుడు. నిర్వహణ: ఇ ఎల్. నారాయణ. 7.45 మధుర స్మృతి.

మద్రాస్ — బి

మ॥ 12.40 పాశ్చాత్య సంగీతం 1.30 ఎస్సుప్రటు: కదంబ కార్యక్రమం. సమర్పణ: జి. లలిత

రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

విజయవాడ, డిసెంబరు 23—23వ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీలు వచ్చేనెల 18వ తేదీన ప్రకాశంజిల్లా వెయిట్ లిఫ్టింగ్ సంఘం ఆధ్వర్యాన చీరాలలో జరుగుతాయని రాష్ట్ర సంఘం కార్యదర్శి శ్రీ సిహెచ్. శేషగిరిరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

దాసరి నారాయణరావు

భార్యఅంటే నాదృష్టిలో పిల్లల్ని కనే యంత్రం! భర్తను కావలసినవన్నీ సమకూర్చే ఒక ఆయా! మిచ్చి బాదస్తులతో మూడ నమ్మకాలతో ఒకమూలకూర్చునే మనలమ్మ! మగాడి సరదాలు తీర్చడానికి పేరే ఆడవాళ్లు ఉన్నారు! అది, భార్యలకు చేతకాదు!

చూడండి!
త్రిరామతారకరామ్స్ సమర్పించు
శ్రీలక్ష్మీనరసింహా ఫిల్మ్స్
నిర్మాత
మావుళ్ళయ్య, భాస్కరరావు
నేత్రం నరకం
రఘురామ (తారకరాము)
సీతారాము (శ్రీతారకరాము), నవభారత్
THARAKARAMA

నాడే సాంఘిక విప్లవాన్ని ప్రభోదించిన ఉద్దండ కవిగారి

వేములవాడ
భీమకవి
చూడండి!

అవసరాలను మించకుండా తీసుకుంటే తప్పులేదు
ఆశకాద్దీ మూటకట్టుకొన్నే అదేదొంగతనం

రేపే ఉదయం ఆటతో విడుదల!

విజయవాడ.....శ్రీలక్ష్మి టాకీస్
గుంటూరు.....లిబర్టీ
పైజాగ్.....రాజేశ్వరీకళామందిర్
నెల్లూరు.....శేషమహల్
రాజమండ్రి.....జయశ్రీ
కాకినాడ.....వెంకటేశ్వర
తెనాలి.....స్వరాజ్య
ఏలూరు.....అంబికా ఎక్స్‌క్లూసివ్
కర్నూలు.....శ్రీరామ్ A/c 70MM
కడప.....రామతీయ ఎక్స్‌క్లూసివ్

కిష్ణకిషోర్ టాకీస్ — మచిలీపట్నం

చిత్రకళావారి...

పెద్దమనిషి

దర్శకత్వం: మాధవన్
నిర్మాత: M.A. రెడ్డి
శ్రీఫిలింస్
VEEKAY
రచన: రాజశ్రీ; సంగీతం: M.S. విశ్వనాథం; సత్యం

RK

రేపే ఉదయం ఆటతో విడుదల!

విజయవాడ...ఊర్వశి 70.M.M A.C
పైజాగ్....గీత్ A.C & సంగీత్ A.C
గుంటూరు.....నాజ్ థియేటర్
రాజమండ్రి....అప్సర

రాజ్‌కపూర్స్ సూపర్‌హిట్

ధరమ్ కరమ్
కలర్
దర్శకత్వం: రణధీర్ కపూర్
సంగీతం: R.D. బర్మన్
శ్రీఫిలింస్
VEEKAY

సంక్రాంతి పండుగ సందర్భముగా
ప్రత్యేక రిబేటు
ది. 20-12-75 నుండి 20-1-76 వరకు 15%+5% రిబేటు ఇవ్వబడును.
స్త్రీల సౌందర్యాభివృద్ధికి వలయు అసలైన వెండ జరీతో తయారయిన కంచి పట్టు చీరలు, లంగాలు, చేళీలు
కంచి ధరలకే విజయవాడ బ్రాంచీలో లభించును.
ఆదివారములు, పండుగ రోజులలో కూడా షాపు తెరచియుండును.
కంచి కామాక్షమ్మ పట్టు చీరల తో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
హెడ్డాఫీసు : కంచి, 168-A, గాంధీ రోడ్డు.
బ్రాంచి మసీదీథి, ఏలూరు రోడ్డు, (సోనోవిజన్ ప్రక్కవీథి) విజయవాడ-2
బ్రాంచి : 27, 2వ అగ్రహారం, సేలం-1.
కె. ఎస్. చారి కారధి అధ్యక్షులు. | టి. ఇ. జ్ఞానసుందరం, బి.ఏ: కార్యదర్శి.



OBM-4494A TEL

రేపే
బ్రహ్మాండమైన విడుదల!
ఉదయంఆటతో
ఉన్నిముష్టికుంపాళ్లో!
బాలిబాయిలో రికార్డులన్నీ తలక్రిందులు చేసిన
అమితాబ్
నటించిన యాక్షన్ చిత్రం!
కుమారి సంజీవ్ కుమార్
షర్మిలాటాగోర్
సంగీతం
కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
నవరంగ్ మూవీస్ వారి

శంకర్
కలర్